# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com






ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 165, | పేజీలు -12 | బుధవారం - 30 - ఏప్రిల్ - 2025 | వెల రూ.2/-




## ఎస్బిఐ ఇన్సూరెన్స్ 20 లక్షల రూపాయల చెక్కును అందజేసిన ఏజీఎం....



లోకల్ గైడ్ తెలంగాణ: లక్సెట్టిపేట: గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన బండి సాయికుమార్ వ్యక్తి ఎస్బిఐ ఖాతా కలిగి 1,000 రూపాయల ఇన్సూరెన్స్ ను చెల్లించినందుకు ఎస్బిఐ ఇన్సూరెన్స్ 20 లక్షల రూపాయల చెక్కును బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్షెట్టి పేట బ్రాంచ్ లో ఏజీఎం రితీష్ చేతుల మీదుగా వారి కుటుంబ అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్షెట్ పేట బ్యాంకు మేనేజర్ సిబ్బంది ఎస్బిఐ రీజనల్ మేనేజర్ నితీష్ కుమార్, బ్యాంకు మేనేజర్ ఆనంద్ పాల్, అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్, బ్యాంకు సిబ్బంది శివకృష్ణ సత్యనారాయణ ఆసిన్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ దేవతను దర్శించుకున్న బండ్ల రాజశేఖర్ రెడ్డి



గద్వాల టౌన్, (లోకల్ గైడ్): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు గ్రామ సమీపంలో స్వయంభూగా వెలసిన జమ్ములమ్మ దేవతను మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అంతకుముందు జమ్ములమ్మ ఆలయ చైర్మన్ వెంకట్రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం జమ్ములమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విచారణ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



జోగులాంబ గద్వాల జిల్లా, (లోకల్ గైడ్ ): ఇందిరమ్మ ఇండ్ల కొరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ పనులను వేగవంతం చేసి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేద సొంతింటి కలను నెరవేర్చబోతోందని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ వేగ వంతంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు పూర్తి బాధ్యతతో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారుల లిస్ట్ సిద్ధం చేయాలని అన్నారు. వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని, ఇందిరమ్మ కమిటీలు కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత కార్డుల పంపిణీ



నల్లగొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ): నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సభ్యత్వం కార్డుల పంపిణీ కార్యక్రమం నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి హాజరై కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1985 లో దేశ చరిత్ర లోనే సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. అప్పటి నుండి ప్రతి రెండు సంవత్సరాలకు సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టి కార్యకర్తలకు ప్రమాదబీమా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల కోసం నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రమాదబీమా ప్రవేశ పెట్టినట్లు వారు తెలిపారు. ఈ సభ్యత్వ కార్డు కార్యకర్త కు ధైర్యం అని అనుకోని పరిస్థితుల్లో కార్యకర్తకు ఏమైనా అయితే ఈ కార్డు కార్యకర్త కుటుంబానికి చేయూత నిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, ఎం, కె ఐ సిద్ధిక్, బక్కతోళ్ళ ఇస్తారి, గోగుల నాగరాజు, ఆరేళ్ళ కొండల్, భూతం వెంకటయ్య, భూతం మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేసిన లక్షలాది ప్రజానీకం

కాంగ్రెస్ వెన్నులో వణుకు పుట్టించిన వరంగల్ సభ.

కాంగ్రెస్ పార్టీ పాలనలో వైఫల్యంతో......

-కె.సి.ఆర్ పిలుపుకు అండగా నిలిచిన లక్షలాది ప్రజానీకం.

-గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు వాకిటి.శ్రీధర్ జిల్లా అధికార ప్రతినిధి.



వనపర్తి ఏప్రిల్ 29 లోకల్ గైడ్ న్యూస్: వరంగల్ రజతోత్సవ సభకు కుంభమేళను తలపించే విధంగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ అన్నారు. నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ కుట్రలు,కుతంత్రాలు దుష్ప్రచారంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలు అమలు పర్చలేక ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్నదని విమర్శించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి పడిగాపులు కాస్తున్న కుంటి సాకులు చెప్పి ప్రభుత్వంలో చలనం లేదని దుయ్యబట్టారు. సభకు వచ్చిన స్పందన చూసి ప్రభుత్వం ఆటంకాలు సృష్టించిందని ట్రాఫిక్ అదుపు చేయడంలో పోలీస్ అధికారులు విఫలమైనారని దానితో 20కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి ప్రజలు నానా ఇబ్బంది పడ్డారని అయిన మొక్కవోని దీక్షతో లక్షలాది తరలివచ్చి ప్రజలు కె.సి.ఆర్ కి అండగా నిలిచారని అన్నారు. నిరంజన్ రెడ్డి నాయకత్వము లో స్వచ్ఛందంగా తరలివచ్చి సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశములో జిల్లా పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి.మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, నీలస్వామి తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



జోగులాంబ గద్వాల జిల్లా, (లోకల్ గైడ్ ): వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్న ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకుని, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు రికార్డులను, ఓపీఎంఎస్ యాప్ లో ఆన్లైన్ ఎంట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని వివరాలు రిజిస్టర్లో పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరించిచే ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 తో పాటు రూ.500 బోనస్ మొత్తం కలిపి రూ.2,820 ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్ను రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లినర్, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మండల వ్యవసాయాధికారి రాజ్ శేఖర్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కిరణ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సమగ్ర పరిష్కారానికే భూభారతి చట్టం

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



జోగులాంబ గద్వాల జిల్లా, (లోకల్ గైడ్ ): భూ సమస్యలపై రెండు అంచెల అప్పీల్ అవకాశం కల్పిస్తూ, సమగ్ర పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. మంగళవారం అయిజ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025, సమగ్ర అంశాలతో ఏప్రిల్ 14న ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు,18 నిబంధనలున్నాయని తెలిపారు. ధరణి వ్యవస్థలో కేవలం వ్యవసాయ భూములే నమోదు అవుతుండగా, భూ భారతి వ్యవస్థలో వ్యవసాయ, వ్యవసాయేతర భూములు రెండు కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.భూ భారతి చట్టంలో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే,పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు సాదా బైనామా ద్వారా భూమి కొనుగోలు చేసిన రైతుల దరఖాస్తులపై ఆర్డీఓలు విచారణ చేసి,అర్హత గల వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తారని తెలిపారు.వారసత్వ భూముల మార్పిడికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసే విధానం అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.లైసెన్స్ సర్వేయర్లను నియమించి భూమి వివాదాలను సర్వే చేసి,మ్యాపులతో పట్టా పాస్ పుస్తకాల్లో చేర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ధరణి వ్యవస్థలో భూ సమస్యలపై నేరుగా సివిల్ కోర్టుకే వెళ్లాల్సి వచ్చేదని,ఇప్పుడు భూభారతి చట్టంలో అధికారుల ఉత్తర్వులపై అసంతృప్తి ఉంటే తహసీల్దార్ నుంచి ఆర్డీవో, ఆ తర్వాత కలెక్టర్ వరకు అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు.భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. గతంలో ధరణిలో 6500 అప్లికేషన్లు వచ్చినప్పటికీ, వాటిలో చాలావరకూ పరిష్కరించ బడినవి, ఇప్పుడు కొత్త చట్టం ద్వారా అన్ని భూ సమస్యలు చట్టం ప్రకారం త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు.భూ వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించనుందని తెలిపారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించు కోవడానికి మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే, చట్టం ప్రకారం చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని, అధికారిలపై బాధ్యతలు అప్పగించడం ద్వారా నిర్దేశిత సమయంలో సేవలు అందిస్తామని తెలిపారు.భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు జిల్లా స్థాయిలోనే వేగంగా పరిష్కారమవుతాయని,రైతులు ఈ చట్టంపై అవగాహన కలిగి దీన్ని సమర్థంగా ఉపయోగించుకుని ప్రయోజనం పొందాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, అయిజ తహసిల్దార్ జ్యోతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనువాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ మధుసూదన్, మండల వ్యవసాయాధికారి జనార్ధన్, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతీయ చట్టాన్ని తీసుకువచ్చింది

### భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి.



నల్లగొండ జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్ తెలంగాణ): భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లో భూ సమస్యలకు పరిష్కారం లేదని, అలాంటిది భూ భారతిలో రైతుల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇందుకుగాను అధికారులే భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలకు వస్తారని, రైతులు వారికున్న భూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా ,శాలి గౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో సమస్యలను పరిష్కరించే అధికారం తహసిల్దార్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఇవ్వడం జరిగిందని, 80 శాతం సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని ఎం పి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం వచ్చిందని, ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ , భూ భారతి వంటి అనేక ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ మనిషికి జీవనాధారమైన భూమి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చిందన్నారు.ధరణి వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకొచ్చిందన్నారు. ధరణిలో కొంతమంది మాత్రమే లబ్ది పొందారని, తమ ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం కల్పించే విధంగా స్పష్టమైన చట్టం భూభారతి ని తీసుకువచ్చిందన్నారు. దీనిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతు భరోసా, రైతు బీమా వంటివి అమలు చేయడం జరుగుతున్నదని, అలాగే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, దాంతోపాటు ఇటీవల సన్న బియ్యం వంటి ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి ఉందని అన్నారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణిని రద్దుచేసి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పిన విధంగానే భూ భారతి కొత్త చట్టం తీసుకురావడం జరిగిందని, తమ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం వల్ల ఎవరు కోర్టుకు, ట్రిబ్యునల్ కు వెళ్లాల్సిన అవసరం లేదని, 80% భూ సమస్యలు తహసిల్దార్ తో,తక్కినవి ఆర్డీవో ,జిల్లా కలెక్టర్ ద్వారానే పరిష్కారం అవుతాయని తెలిపారు.అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో భూములకు సంబంధించి ఉన్న సమస్యలను భూ భారతిలో పరిష్కరించేందుకు ఉన్న వెసులుబాట్లను వివరించారు.రికార్డుల సవరణకు భూ భారతిలో ఆ అవకాశం ఉందని తెలిపారు. భూములకు సంబంధించిన రికార్డులను ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఏవైనా తప్పులుంటే సరి చేసుకోవచ్చని పేర్కొన్నారు . జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అమల్లోకి వస్తుందని, చట్టం ఇదివరకే అమలులో ఉందని చెప్పారు. రైతులు భూములను ఎవరు అన్యాక్రాంతం చేసుకోవడానికి భూ భారతిలో అవకాశమే లేదని, సరైన ఆధారాలు రికార్డులు కలిగి ఉండి మోక మీద ఉంటే చాలు అన్నారు . ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, భూభారతి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించారు . మార్కెట్ కమిటీ అధ్యక్షులు శంకర్ రెడ్డి ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మురళి, వైస్ చైర్మన్ నరసింహ, మహేందర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. తహసిల్దార్ సైదులు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఎంపీడీవో జ్యోతి, ఇతర మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

హైదరాబాద్, ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ): సోమవారం వర్గల్ మండలంలోని శాకారం గ్రామంలో భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార సంబంధాలశాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గజ్వేల్ మండలంలోని కోమటిబండ మిషన్ భగీరథ ఆవరణలోని హెలి ప్యాడ్ లో హెలికాప్టర్ దిగిన మంత్రులకు జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా శాకారం గ్రామంలోని అవగాహన సదస్సు వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ భూభారతి చట్టం 2025 పై క్లుప్తంగా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఒక రోల్ మోడల్ భూభారతి చట్టం 2025. ఈ చట్టం వెనుక అందరి కృషి, శ్రమ ఉంది. సార్వత్రిక ఎన్నికల ముందు ధరణి స్థానంలో భూభారతి చట్టం తీసుకొస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా సహచర మంత్రులందరం తెలియజేశారు ఇప్పుడు వచ్చిన ప్రభుత్వంఇందిరమ్మ ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వం. ఇది ఈ అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది ధరణితో ఇబ్బందులు కష్టాలు పడ్డ రైతుల కష్టాలు ఇక తీరుతాయి. నాలుగు గోడల మధ్య తయారు చేసిన ధరణితో రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారు. కానీ భూభారతి చట్టాన్ని 18 రాష్ట్రాల్లో పరిశీలించి ప్రజల ముందుకు తీసుకువచ్చి మేధావులు మేధమథనం చేసి, రిటైర్డ్ ఉద్యోగులు, అన్నదాతలు అందరి సలహాలు సూచనలు తీసుకొని అసెంబ్లీలో చర్చించి అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చాము. దీనిని పగడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే. రెవెన్యూ అధికారులు కూడా రైతు కుటుంబాలనుండి వచ్చినవారే రైతులను ఇబ్బంది పెట్టకుండా కార్యాలయాల చుట్టూ తిప్పకుండా ప్రభుత్వ రాజ్యం లక్ష్యం మేరకు మీ మీ స్థాయిలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెవెన్యూ అధికారులు సమస్యలు పరిష్కరించాలి. అధికారులు తప్పు చేస్తే శిక్షించే అధికారం ఈ చట్టంలో ఉంది. తాసిల్దార్ నుండి కలెక్టర్ వరకు జరిగిన నిర్ణయాలపై ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ నుండి సిసిఎల్ఏకు వరకు ఆపిల్ కు వెళ్లే అవకాశం ఉంది. రాష్ట్రంలో 4 జిల్లాల్లోని 4 మండలాల్లోని అన్ని రెవెన్యూ గ్రామాలలో పైలట్ ప్రాజెక్టుగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నాము. తాసిల్దార్ నేతృత్వంలో రెవెన్యూ టీం గ్రామాలకు వెళ్లి సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 30 వ తేదీలోగా పూర్తవుతాయి. వచ్చే నెల రెండు మూడు తేదీల నుండి రాష్ట్రంలోని మిగతా 29 జిల్లాల్లో ఒక్కో మండలంలోని అన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తాం. ఏ ఒక్క రైతు ఆఫీస్ కు కానీ, కోర్ట్ కు గాని, ట్రిబ్యునల్ వెళ్లనవసరం లేదు. భూములు ఉండి అత్యవసరానికి ఎకరం, అరెకరం అమ్ముకుందామన్న ఆనాడు ధరణితో ఇబ్బంది కలిగేది. నాడు సాదా బైనమాలను రెగ్యులర్ చేస్తామంటే 9 లక్షల 26,వేల మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఒకరికి రెగ్యులరైజ్ కాలేదు. కానీ ఇప్పుడు సదా బైనమాలకు మోక్షం లభించనుంది. రాబోవు రోజుల్లో మనిషికి ఆధార్ లాగే రైతుల ఖాతా నెంబర్ ఇస్తాము అదే భూదార్ నెంబర్. ఆనాడు స్వార్థం కోసం రద్దు చేసిన వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ వలన రైతులు ఆసాములు ఎంతో ఇబ్బంది పడ్డారు. మంచి ఫలితాల కోసం వీఆర్వో వ్యవస్థను మళ్లీ తీసుకు వస్తాము. రెండు, రెండున్నర వారాల్లోనే 10956 గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తాము. త్వరలోనే భారీ మొత్తంలో సర్వేయర్లను నియమిస్తాము. లైసెన్స్ సర్వేయర్లను 6 వేల మందికి ట్రైనింగ్ మరియు లైసెన్స్ ఇచ్చి సర్వేకు ఉపయోగిస్తాము. 3, 4 రోజుల్లోనే ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తాము. పేదలలో పేదలు ఇల్లు నిర్మించుకోవాలి. చిత్తశుద్ధితో పేదవారి కన్నీళ్లు తుడిచే ఇందిరమ్మ ప్రభుత్వం ఇది ఇందిరమ్మ అంటేనే ఇందిరమ్మ ఇల్లు కాబట్టి మొదటి విడుతలో మంజూరయ్యే ఇండ్లను పేదలలో పేదలు నిర్మించుకోవాలి. ఈ నియోజకవర్గానికి కూడా 3500 ఇండ్లను ఇస్తాము.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ధరణితో రైతులు పడ్డ ఇబ్బందులు, అగచాట్లను చూసి ఇకపై రాష్ట్రంలో భూసమస్య పరిష్కారం కొరకు ఏ రైతు కూడా అవస్థలు పడకుడదని వారికి నూటికి నూరు శాతం న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించి, భూభారతి చట్టానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ చట్టాన్ని అమలు చేయడమే కాదు దీనిపై ప్రతి రైతుకు అవగాహన కల్పించడంతో పాటు చట్టంలో అవసరమైన సవరణల కోసం ఒకే సారి కాకుండా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ గా నియమించడం జరిగిందని తెలిపారు. ప్రజలను ఈ చట్టం గురించి చైతన్యవంతం చేసేందుకు ఇప్పటికే ఈ అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని మరియు అనుకున్న స్థాయిలో విజయవంతం కూడా అయ్యాయని అన్నారు , ఈ అవగాహన సదస్సుల ద్వారా రైతుల నుంచి సేకరించిన సమాచారంతో చట్టాన్ని మరింత మెరుగు పర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో భూములను అన్యాక్రాంతం చేసుకోవడం, అమ్ముకోవడం వంటివి కోకొల్లలుగా ఉన్నాయని. భూ సమస్యల సమస్యల పరిష్కారం కొరకు రైతులు ఎక్కడికి వెళ్లాలో తెలియక, ఏ చట్టం ప్రకారం ఫిర్యాదు చేయాలో తెలియక వేలాది రూపాయలు పోగొట్టుకుని రైతులు ఆందోళన చెందారన్నారు. ఈ కార్యక్రమంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని, సమస్యను గురుంచి అధికారుల దృష్టికి తీసుకువెళితే చాలు వారే ఆ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. అధికారులు భూసమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని, ఎక్కడైనా తప్పులు జరిగినట్లు గుర్తిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,

భూమి అంటే ఒక విశ్వాసం, భూమి అంటే ఒక నమ్మకం. అలాంటి భూమికి సరైన పత్రాలు లేక ఆ భూ సమస్యల పరిష్కారం కొరకు అధికారుల చుట్టూ కోర్టుల చుట్టూ తిరుగుతూ అగౌరవ పడి, ఇబ్బందులు పడే స్థితిని భూ స్వాములు, భూ హక్కుదారులు అధిగమించాలని భూభారతి చట్టాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ధరణి తో భూమికి సంబంధించిన చిన్న చిన్న సమస్యలకు సైతం పరిష్కారం లభించక రైతులు అనేక అగచాట్లు పడ్డారని అన్నారు. భూమికి సంబంధించిన చిన్న సమస్యను కూడా పరిష్కరించే అవకాశం లేని ధరణి ని బంగాళాఖాతం లో వేసి భూ ఆసాములను ఎక్కడ అగౌరవ పరచకుండా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే భూభారతి చట్టం 2025 ని నేరుగా, చట్టబద్ధంగా, పారదర్శకంగా అమలు చేయడం జరిగిందని స్పష్టం చేసారు. ఇప్పటికే ఈ చట్టం గురుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఈ చట్టం గురించి తెలిసేలా అనేక అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ భూములు, దేవాలయ, బంజరు భూములు కబ్జాకు గురయ్యాయని గుర్తించినట్లైతే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, రెవిన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడను పరామర్శించిన జేఎస్టీయూసీ నాయకులు



హైదరాబాద్, ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ): జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడను జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు హైదరాబాద్ ని తిరుమల హిల్స్ కాలనీలోని తన నివాసంలో కలిసి పరామర్శించారు. కాలు ఫ్రాక్చర్ తో గత రెండు నెలలుగా బాధ పడుతున్న కేఎస్ఆర్ గౌడ త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని జెస్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీ జేఎస్టీయూసీ అధ్యక్షుడు ఇంజ గణేష్, ఉపాధ్యక్షుడు బొడికల వెంకట్, ప్రధాన కార్యదర్శి జయరాజ్ తదితరులు ఆకాంక్షించారు. త్వరలో అసంఘటిత కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాటానికి కార్యాచరణ చేపడదామని కార్మిక నాయకులతో ఈ సందర్భంగా కేఎస్ఆర్ గౌడ అన్నారు. మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో జేఎస్టీయూసీ నిర్వహించే మే డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కేఎస్ఆర్ గౌడను ఇంజ గణేష్ ఆహ్వానించారు.



## నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్కను కలిసిన కలిశారు

హైదరాబాద్ ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 29: నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కే రామకృష్ణారావు నియమితులైన నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని మంగళవారం ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన కె. రామకృష్ణారావు

LGTV

# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com




ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 165, | పేజీలు -12 | బుధవారం - 30 - ఏప్రిల్ - 2025 | వెల రూ.2/-

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

# మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

## మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు



- అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం
- విమానాశ్రయం, హెటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన
- గర సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**(లోకల్ గైడ్):**హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు మిగతా.. 4లో

# బీఆర్ఎస్ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది

- గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలింది
- కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం బీఆర్ఎస్‌వాళ్లు తప్పుడు ప్రచారాలు చేశారు
- ఎన్‌డిఎస్‌ఏ అథారిటీ బిల్లుకు పార్లమెంట్‌లో బిఆర్ఎస్ మద్దతు పలికింది
- దేశంలో ఏ బ్యారేజీకి ఎలాంటి సమస్య వచ్చినా ఎన్‌డిఎస్‌ఏ నుంచే అభిప్రాయం చెప్తుంది




**(లోకల్ గైడ్):**హైదరాబాద్: మేడిగడ్డ ప్రాజెక్టు కట్టింది.. కూలిపోయింది.. ఈ విషయాన్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికగా ఇచ్చిందని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనేనని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై తెలంగాణ సచివాలయంలో మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించారాయన. మిగతా.. 4లో

# నేడు విజయవాడకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- టీడీపీ నేత దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకకు వెళ్లనున్న రేవంత్
- గత వారం రేవంత్ నివాసానికి వెళ్లి పెళ్లికి ఆహ్వానించిన దేవినేని ఉమా
- వివాహ వేడుకలో చంద్రబాబును రేవంత్ కలిసే అవకాశం



**(లోకల్ గైడ్):**హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఏపీలో పర్యటించనున్నారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనేందుకు ఆయన బెజవాడకు వెళ్లనున్నారు. నేడు ఉదయం 9.15 గంటలకు రేవంత్ రెడ్డి బేగంపేట విమానాశ్రయం నుంచి మిగతా.. 4లో




# స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్

- భగవద్గీతలోని అంశాన్ని తన బదిలీకి అన్వయిస్తూ ట్వీట్ చేశారు
- కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన
- 4 నెలలు టూరిజం అభివృద్ధి కోసం నా వంతు కృషి చేశాను
- దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న టూరిజం పాలసీ 25-30లో రాష్ట్రానికి పరిచయం చేశాను" మిగతా.. 4లో

# కెనడా ఎన్నికల్లో భారత్ అనుకూల మార్క్ కార్నీ




## ఘన విజయం.. శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

ట్రూడో హయాంలో దెబ్బతిన్న భారత్-కెనడా సంబంధాలు

సంబంధాల పునరుద్ధరణకు కార్నీ సుముఖత

ద్వైపాక్షిక, వాణిజ్య బంధాలు మెరుగుపడే సూచనలు

# ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్ ను ఏకిపారేసిన భారత్




పాకిస్థాన్ ఒక బాధ్యతారాహిత్య దేశమన్న భారత్

ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని మండిపాటు

ప్రపంచం దీన్ని చూసీ చూడనట్లు వదిలేయకూడదని వ్యాఖ్య

## హైకోర్టును ఆశ్రయించిన

# ముగ్గురు ఐపీఎస్‌లు



భూదాన్ భూముల వ్యవహారంలో కొద్ది రోజుల క్రితం హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీ మిగతా.. 4లో

26 మంది ఆఫీసర్లకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని సింగిల్ బెంచ్ తీర్పు

తీర్పు వెలువడే వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181, 182, 194, 195లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని అధికారులకు స్పష్టం




# అలా మాట్లాడితే... పాకిస్థాన్‌కే వెళ్లిపోండి డిప్యూటీ సీఎం పవన్

- పహల్గామ్ దాడి నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు
- మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్న పవన్
- అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలన్న జనసేనాని
- ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్న డిప్యూటీ సీఎం

# చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు

## జిల్లాల్లో మీరే సర్వం. మీరే పార్టీ.. పార్టీయే మీరు



వైఫల్యం చెందింది. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం

రాష్ట్రంలో అమలవుతోంది. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. వీటిని ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి' అని సూచించారు. జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీది ప్రజా సంబంధిత అంశాల్లో ఒకరి ఆదేశాలకోసం మీరు ఎదురు చూడొద్దు. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలి.

**(లోకల్ గైడ్):**గుంటూరు: సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదంటూ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు సహా అనేక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా

జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీది

మే నెలలోపు మండల కమిటీలు పూర్తిచేయాలి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది

మనమంతా రాజకీయ నాయకులం

మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

అంతా ఇంతాకాదు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే. రెడ్ బుక్ రాజ్యాంగం నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసి మొదట కదలాల్సిందే మీరే. ప్రజలకు అండగా మిగతా.. 4లో




# ఏపీ మెగా డీఎస్సీ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థుల విషయంలో కీలక నిర్ణయం

- ఏపీలో 16,347 టీచర్ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థులు డిగ్రీలో 40 శాతం మార్కులతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు
- ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

# ఉగ్రదాడి నేపథ్యంలో మోదీకి రాహుల్ గాంధీ లేఖ

పార్లమెంట్ ప్రత్యేక సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని కోరిన రాహుల్

దాడి బాధితులకు నివాళి, భవిష్యత్ చర్యలపై చర్చకు పిలుపు

ఉగ్రవాదంపై దేశం ఐక్యత చాటాలని లేఖలో విజ్ఞప్తి

**(లోకల్ గైడ్):**ఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ



రాశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంయుక్తంగా ఈ లేఖను పంపారు. పహల్గామ్ దాడి పరిణామాలపై చర్చించేందుకు వీలైనంత త్వరగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు తమ లేఖలో ప్రధానిని కోరారు. మిగతా.. 4లో

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
బుధవారం - 30 - ఏప్రిల్ - 2025

# కెనడా ఎన్నికల్లో భారత్ అనుకూల మార్క్ కార్నీ

**(లోకల్ గైడ్):**ఢిల్లీ: కెనడా ఎన్నికల్లో లిబరల్స్ పార్టీ భారీ ఆధిక్యంతో విజయం సాధించింది. దీంతో మార్క్ కార్నీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. మార్క్ కార్నీ భారత్‌తో సత్సంబంధాలు కోరుకుంటున్నట్లు గతంలో పలుమార్లు వెల్లడించారు. లిబరల్ పార్టీ ఘన విజయం నేపథ్యంలో మార్క్ కార్నీకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరు దేశాల మధ్య ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన పట్ల ఉన్న నిబద్ధతను ప్రస్తావిస్తూ, కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు కలిసి పనిచేయడానికి భారత్ ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. గత ప్రధాని జస్టిన్ ట్రూడో హయాంలో భారత్-కెనడా మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా, ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో కెనడా ప్రభుత్వం భారత్‌పై నిరాధార ఆరోపణలు చేయడంతో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇరు దేశాలు దౌత్యవేత్తలను పరస్పరం బహిష్కరించుకునే వరకు వెళ్లింది. అనంతరం ట్రూడో సొంత పార్టీలోనే వ్యతిరేకత రావడంతో ఆయన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో మార్క్ కార్నీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడానికి, విభేదాలను పరిష్కరించడానికి కృషి చేస్తామని కార్నీ గతంలోనే సంకేతాలు ఇచ్చారు. భారత్‌తో కెనడియన్లకు వ్యక్తిగత, ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని ఆయన గుర్తించారు. న్యూఢిల్లీతో దౌత్య, వాణిజ్య సంబంధాలను తిరిగి గాడిలో పెట్టడానికి చర్యలు తీసుకుంటామని కార్నీ హామీ ఇవ్వడం ఇరు దేశాల మధ్య సహకారానికి, ముఖ్యంగా వాణిజ్య బలోపేతానికి, కెనడాలో విద్యను అభ్యసించే భారతీయ విద్యార్థులకు సానుకూల పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. కార్నీ నాయకత్వంలో భారత్-కెనడా ద్వైపాక్షిక బంధం తిరిగి బలపడుతుందని ఆశిస్తున్నారు.

# ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్ ను ఏకిపారేసిన భారత్

ఢిల్లీ: ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఉగ్రవాదులకు తమ దేశం మద్దతు ఇవ్వడమే కాకుండా, వారికి శిక్షణ కూడా ఇస్తోందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా అంగీకరించిన విషయాన్ని భారత్ ప్రముఖంగా ప్రస్తావించింది. పాకిస్థాన్ ఈ అంతర్జాతీయ వేదికను దుర్వినియోగం చేస్తూ, భారత్‌పై నిరాధార ప్రచారానికి పాల్పడుతోందని మండిపడింది. భారత డిప్యూటీ పర్మినెంట్ రెప్రజెంటేటివ్ యోజన పటేల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ తీరును తీవ్రంగా ఖండించారు. "ఒక నిర్దిష్ట ప్రతినిధి బృందం ఈ వేదికను దుర్వినియోగం చేయడం, దాని ప్రాముఖ్యతను తగ్గించడం దురదృష్టకరం. భారత్‌పై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రచారంలో మునిగి తేలుతున్నారు. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల ఓ టెలివిజన్ ఇంటర్వ్యూలో పాక్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ, నిధులు సమకూర్చడం వంటి చరిత్రను అంగీకరించిన విషయాన్ని ప్రపంచమంతా విన్నది" అని యోజన పటేల్ గుర్తు చేశారు. "ఈ బహిరంగ ఒప్పుకోలు ఎవరినీ ఆశ్చర్యపరచదు. ఇది ప్రపంచ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, ప్రాంతాన్ని అస్థిరపరుస్తున్న పాకిస్థాన్‌ను ఒక బాధ్యతారహిత రాజ్యంగా బయటపెడుతోంది. ప్రపంచం ఇకనైనా దీన్ని చూసీచూడనట్లు వదిలేయకూడదు" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా నాయకులు, ప్రభుత్వాలు అందించిన బలమైన, నిస్సందేహమైన మద్దతుకు, సంఘీభావానికి భారత్ కృతజ్ఞతలు తెలుపుతోందని ఆమె చెప్పారు. ఉగ్రవాదం పట్ల అంతర్జాతీయ సమాజం జీరో టాలరెన్స్‌తో ఉందని చెప్పడానికి ఈ మద్దతే నిదర్శనమని అన్నారు. 2008 నాటి ముంబై దాడుల తర్వాత పౌరులు అత్యధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోయింది పహల్గామ్ దాడిలోనేనని ఆమె గుర్తు చేశారు. "ఐరాస భద్రతా మండలి తన ప్రకటనలో చెప్పినట్లుగా, ఇలాంటి నీచమైన ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిని, వాటిని నిర్వహించిన వారిని, నిధులు సమకూర్చిన వారిని, స్పాన్సర్ చేసిన వారిని కచ్చితంగా బాధ్యులను చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాలి" అని యోజన పటేల్ స్పష్టం చేశారు.

# అలా మాట్లాడితే... పాకిస్థాన్‌కే వెళ్లిపోండి డిప్యూటీ సీఎం పవన్

**(లోకల్ గైడ్):**అమరావతి: పహల్గామ్ ఉగ్రవాద ఘటన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్నారు. అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని జనసేనాని అన్నారు. ఈ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఈరోజు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాలులో జనసేన పార్టీ నివాళుల కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలని అన్నారు. ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని తెలిపారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ గుర్తుచేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు ఫ్యామిలీకి పార్టీ తరఫున రూ.50లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. "చనిపోయిన మధుసూదన్‌రావు ఎవరికి హాని చేశారు. కుటుంబాన్ని తీసుకుని కశ్మీర్‌కు వెళ్తే చంపేశారు. కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని మధు భార్య చెప్పారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటే. ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలి. మత కలహాలు సృష్టించేవారి పట్ల అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

# ఏపీ మెగా డీఎస్సీ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థుల విషయంలో కీలక నిర్ణయం

**(లోకల్ గైడ్):**అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వం ఇటీవల 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 20 నుంచి మే 15 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ కొనసాగనుంది. ఈ క్రమంలో తాజాగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా కేటగిరీలకు చెందిన అభ్యర్థులు డిగ్రీలో 40 శాతం మార్కులతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. బీఈడీకి, టెట్‌కు డిగ్రీలో 40 శాతం మార్కుల అర్హత ఉండగా... డీఎస్సీకి మాత్రం 45 శాతం పెట్టడం పట్ల అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వారి అభ్యర్థన మేరకు డిగ్రీలో 40 శాతం మార్కులతో దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక, జనరల్ అభ్యర్థులకు మాత్రం డిగ్రీలో 50 శాతం మార్కులు ఉండాల్సిందేనని ఈ సందర్భంగా ప్రభుత్వం తేల్చి చెప్పింది. కాగా, ఏపీ డీఎస్సీ-2025కి సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్ https://apdsc.apcfss.in/లో పొందుపరిచారు. ఏప్రిల్ 20 నుంచి ప్రారంభమైన ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, ఫీజుల చెల్లింపు మే 15 వరకు కొనసాగనుంది. అలాగే మే 30 నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే డీఎస్సీ పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది.

# స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్

హైదరాబాద్(**లోకల్ గైడ్):** తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ ట్వీట్లు పలు వివాదాలకు దారి తీసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ క్రమంలో ఆమె మరో సంచలన ట్వీట్ చేశారు. తనపై వేటు తర్వాత ఎక్స్ వేదికగా ఆమె స్పందిస్తూ.. భగవద్గీతలోని అంశాన్ని తన బదిలీకి అన్వయిస్తూ ట్వీట్ చేశారు. కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన. 4 నెలలు టూరిజం అభివృద్ధి కోసం నా వంతు కృషి చేశాను. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న టూరిజం పాలసీ 25-30లో రాష్ట్రానికి పరిచయం చేశాను" అని ట్వీట్ చేశారు. "నిర్లక్ష్యానికి గురైన టూరిస్ట్ సర్క్యూట్‌లలో దిశ, పెట్టుబడి కోసం పటిష్టమైన ఫ్రేమ్‌ని సృష్టించాను. డిపార్ట్‌మెంట్ పని శైలిని పునరుద్ధరించాను. జవాబుదారీతనం నింపడానికి ప్రయత్నించాను. లాజిస్టిక్స్, ప్లానింగ్ కోసం పునాది వేసి- గ్లోబల్ ఈవెంట్ కోసం ప్రయత్నం మొదలు పెట్టాను.. అది నాకు ఆనందం.. గౌరవంగా ఉంది"అంటూ స్మితా ట్వీట్ చేశారు. కాగా, కంచ గచ్చిబౌలి భూవివాదంలో స్మితా సబర్వాల్.. ఏఐ ఫోటో రిట్వీట్ చేసిందని పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఆమె.. రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టు చేయడం వివాదాస్పదంగా మారిన క్రమంలో తెలంగాణ ప్రభుత్వం.. స్మితాపై బదిలీ వేటు వేసింది. ఆమెను ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమిషన్) సభ్య కార్యదర్శిగా బదిలీ చేసింది.

# నేడు విజయవాడకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

మూడవ పేజి తరువాయి



నేడు ఉదయం 9.15 గంటలకు రేవంత్ రెడ్డి బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరుతారు. ఉదయం 10.40 గంటలకు విజయవాడ సమీపంలోని కానూరులో ఉన్న ధనేకుల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో ఉదయం 10.50 గంటల నుంచి 11.30 గంటల వరకు జరిగే వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. అనంతరం విజయవాడ నుంచి తిరుగుపయనమవుతారు. మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్ చేరుకుంటారు. గత వారం దేవినేని ఉమా హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డిని కలిసి, తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. పెళ్లికి తప్పకుండా హాజరు కావాలని ఆయన సీఎంను ఆహ్వానించారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు దేవినేని ఉమాతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. పార్టీలు మారినప్పటికీ వారి మధ్య స్నేహ బంధం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మిత్రుడి ఆహ్వానం మేరకు రేవంత్ రెడ్డి ఈ వివాహానికి హాజరవుతున్నారు. మరోవైపు, ఈ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా హాజరవనున్నారు. ఈ క్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదికపై కలుసుకునే అవకాశం ఉంది.

# హైకోర్టును ఆశ్రయించిన ముగ్గురు ఐపీఎస్‌లు

**(లోకల్ గైడ్):**హైదరాబాద్: పలువురు ఐపీఎస్‌లు.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. భూదాన్ భూముల వ్యవహారంలో కొద్ది రోజుల క్రితం హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. 26 మంది ఆఫీసర్లకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని సింగిల్ బెంచ్ తీర్పునిచ్చింది. ఈ నెల 24న సింగిల్ బెంచ్ జస్టిస్ భాస్కర్‌రెడ్డి తీర్పు వెల్లడించారు. సింగిల్ బెంచ్ తీర్పుపై ముగ్గురు ఐపీఎస్‌లు అప్పీల్ చేశారు. మహేష్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్యా మిశ్రా అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా భూదాన్ భూముల కబ్జా, అక్రమాలపై దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చడానికి సీబీఐ విచారణ జరి పించాలని హైకోర్టు నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనికి సన్న ద్ధంగా ఉన్నారా? లేరా? అనే దానిపై వైఖరిని తెలియజేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారంతా కీలక స్థానాల్లోని ఉన్నతాధికారులని, వారిపై ఆరోపణలు కూడా అంతే తీవ్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. తీర్పు వెలువడే వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181, 182, 194, 195లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని అధికారులకు స్పష్టం చేసింది. తమ ముందున్న పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారాన్ని రాజ్యాంగం కల్పించిందని, ఆ మేరకు ఆర్టికల్ 226ను వినియోగించుకుని ఈ ఆదేశాలు ఇస్తున్నామని తేల్చిచెప్పింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం సహా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ప్రతివాదులకు స్పష్టంచేసింది. అదీగాక, ఆరోపణల తీవ్రత దృష్ట్యా పిటిషన్ ఉపసంహరించుకునే అవకాశాన్ని పిటిషనర్‌కు ఇవ్వడం లేదని పేర్కొంది. ఒకవేళ పిటిషనర్ ఉపసంహరించుకోవాలని భావించినా అనుమతించవద్దని రిజిస్ట్రీని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూ కబ్జాలపై ఫిబ్రవరి 16న, మార్చి 8న అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ అంబర్‌పేట్‌కు చెందిన బిర్లా మహేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీనియర్ ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నకిలీ రికార్డులు సృష్టించి కోట్లాది రూపాయల విలువైన భూమిని కాజేసే చర్యలు చేపట్టారన్నారు. ఇప్పటికే కొందరు అనధికారికంగా భూములను బదిలీ కూడా చేయించుకున్నారని చెప్పారు. 26 మంది ఉన్నతాధికారులు భూకబ్జాలో ఉన్నందున ఈ అంశంపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం గత గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ వాదనలు వినిపిస్తూ.. 'భూదాన్ భూములపై బినామీల పేరిట రిజిస్ట్రేషన్, భూ కబ్జా, మనీలాండరింగ్‌పై విచారణ జరిపించాలని మహేశ్ పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ కుంభకోణంలో ఉన్నారు. కొందరు అధికారులకు అందజేసిన పట్టాదారు పాస్‌బుక్‌లు, మ్యుటేషన్ ప్రొసీడింగ్‌లపై వివరాలు సమర్పించేలా రిజిస్ట్రేషన్, స్టాంపుల కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు ఆదేశాలు జారీ చేయండి. భూకబ్జాలో తెలంగాణతోపాటు ఏపీకి చెందిన సీనియర్ అధికారుల పాత్ర ఉంది. పిటిషనర్‌కు హక్కుగా ఉన్న భూమిని మోసపూరితంగా బదిలీ చేసుకున్నట్లు అధికారులు తప్పుడు డాక్యుమెంట్లు చూపించారు. అధికారులు భూరికార్డులను ఎలా తారుమారు చేశారో, తప్పుడు వారసత్వ పత్రాలు ఎలా తయారయ్యాయో.. పట్టాదార్ పాస్‌బుక్‌లను చట్టవిరుద్ధంగా ఎలా జారీ చేశారో దర్యాప్తు చేయాల్సి ఉంది. ధరణి పోర్టల్‌ను కూడా దుర్వినియోగం చేశారు. తన భూమి కోసం పోరాడుతున్న పిటిషనర్‌కు సాయం చేసే బదులు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. ఇప్పటికే 10కిపైగా లీగల్ నోటీసులు పంపారు. క్షమాపణ చెప్పకపోతే తీవ్ర చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నారు. మోసపూరిత పాస్‌బుక్‌లను రద్దు చేయాలి. భూమిని ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకోవాలి. సంబంధిత అధికారులపై విచారణకు ఆదేశించాలి' అని చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఇది అతి పెద్ద భూ కుంభకోణంలా కనిపిస్తున్నందున ఆ భూములకు సంబంధించి తదుపరి లావాదేవీలన్నింటినీ నిలిపివేయాలని ఆదేశించారు. తదుపరి విచారణను జూన్ 12కు వాయిదా వేశారు.

# బీఆర్ఎస్ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది

మూడవ పేజి తరువాయి

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించింది బాధ్యత గల పౌరుడిగా మాట్లాడుతున్నా. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం బీఆర్ఎస్‌వాళ్లు తప్పుడు ప్రచారాలు చేశారు. 16 లక్షల ఎకరాల ఆయకట్టు కోసం.. 38వేల కోట్లతో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం అనాడు వైఎస్సార్ శంకుస్థాపన చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రీ ఇంజినీరింగ్, రీ డిజైనింగ్ చేసింది. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలు పెంచింది. కమీషన్లకక్కుర్తి కోసం ప్రాణహిత డిజైన్ మార్చింది. చివరకు తుమ్మిడిహెట్టి వద్ద కట్టాల్సిన బ్యారేజి...మేడిగడ్డ వద్ద వంద మీటర్ల హైట్ తో కట్టారు. దీని వల్ల ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగింది. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చే బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద తప్పు చేసింది. బ్యారేజీల నిర్మాణ సమయంలోనే లోపాలు తెలిసినప్పటికీ సరిదిద్దుకోలేదు. సుందిళ్ల, అన్నారం దగ్గర సాయిల్ టెస్ట్ చేయలేదు. ప్రారంభానికి ముందే లోపాలు బయటపడ్డాయి.. కానీ, బీఆర్ఎస్ ఒప్పుకోలేదు. దీంతో తీవ్ర నష్టం జరిగింది. కాళేశ్వరం డిజైన్లు ఒకలా ఉంటే.. మరోలా నిర్మాణం చేశారు. ప్రాజెక్టు కోసం 85 వేల కోట్లు అంచనా వేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం లోన్లు ఇవ్వలేదు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలింది. ఎన్‌డిఎస్ఏ మేడిగడ్డ పరిశీలనకు వచ్చింది గత ప్రభుత్వం పాలనలోనే. మేడిగడ్డ లో డిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్‌డిఎస్ఏ రిపోర్ట్ గత ప్రభుత్వ హయంలోనే ఇచ్చారు. ఎన్‌డిఎస్ఏ అథారిటీ బిల్లుకు పార్లమెంట్‌లో బిఆర్ఎస్ మద్దతు పలికింది. దేశంలో 5600 బ్యారేజీలు, డ్యామ్‌లను ఎన్‌డీఎస్ఏ పర్యవేక్షిస్తోంది. దేశంలో ఏ బ్యారేజీకి ఎలాంటి సమస్య వచ్చినా ఎన్‌డిఎస్ఏ నుంచే అభిప్రాయం చెప్తుంది. ఎన్‌డిఎస్ఏ లో జాతీయ అంతర్జాతీయ నిపుణులు ఉన్నారు. అలాంటిది ఎన్‌డిఎస్ఏనిపుణులను సైతం బిఆర్ఎస్ నాయకులు కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రంపై లక్షన్నర కోట్ల భారం పడుతోంది. ప్రాజెక్టు కోసం తీసుకున్న అప్పులకు మిత్తి ఏడాదికి 16వేలు కట్టాల్సి వస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక మేడిగడ్డపై ఎన్‌డీఎస్‌కు లేఖ చేశాం. 14 నెలలు పరిశీలించి నివేదిక రూపొందించింది. గత ప్రభుత్వ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది తుమ్మెడిహట్టి దగ్గర రెండు ప్రాజెక్టులు కడతామన్నారు. తట్టెడు మట్టి కూడా పోయలేదు. పైగా అక్కడ నీటి లభ్యత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు.. లొకేషన్ పెద్ద మిస్టేక్. అది కూలినప్పుడు కేసీఆర్ సీఎంగా ఉన్నారు. వాల్స్, భీమ్స్‌లో రంధ్రాలు వచ్చాయని ఎన్‌డీఎస్ఏ పేర్కొంది. ఇంతకన్నా సిగ్గు చేటు ఉంటుందా?. సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి.. అనవసర మాటలు మాట్లాడుతున్నారు అని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. కాళేశ్వరాన్ని ఉపయోగించుకునే స్థితి లేదని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. రీడిజైన్ చేసి నిర్మాణం చేయాలని చెప్పింది. రిపోర్ట్ ఆధారంగానే ముందుకు వెళ్తాం ప్రాజెక్టు తప్పిదాలకు కారణమైన అధికారుల పై చట్టప్రకారం చర్యలు ఉంటాయి. అధికారులు తప్పిదాలు చేయడానికి కారణమైన వ్యక్తి గత ప్రభుత్వ పెద్ద కేసీఆర్ . చట్టప్రకారం గత ప్రభుత్వ పాలకులు, అధికారులపై చర్యలు ఉంటాయి. రాబోయే కేబినెట్ భేటీలో %చీణూూ% రిపోర్ట్ పై చర్చ జరుపుతాం. క్యాబినెట్ లో చర్చించిన తర్వాత ప్రాజెక్టు పై తదుపరి కార్యాచరణ ప్రకటన చేస్తాం.

# ఉగ్రదాడి నేపథ్యంలో మోదీకి రాహుల్ గాంధీ లేఖ

మూడవ పేజి తరువాయి



పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు తమ లేఖలో ప్రధానిని కోరారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం యావత్తూ ఐక్యంగా నిలుస్తుందనే బలమైన సందేశాన్ని ప్రపంచానికి అందించాల్సిన అవసరం ఉందని రాహుల్, ఖర్గే తమ లేఖలో నొక్కి చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి సభ నివాళులర్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన భద్రతా చర్యలపై పార్లమెంట్ వేదికగా సమగ్రంగా చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు. మరోవైపు, పహల్గామ్ దాడి జరిగిన వెంటనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై, ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. అనంతరం జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడంతో పాటు, తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. అయితే, ఆ కీలక సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే అప్పట్లోనే తప్పుబట్టారు. ప్రధాని స్వయంగా హాజరై పరిస్థితిని వివరిస్తే బాగుండేదని ఖర్గే అభిప్రాయపడ్డారు. ఇప్పుడు మరోసారి పార్లమెంట్ సమావేశాల ఆవశ్యకతను గుర్తుచేస్తూ రాహుల్ గాంధీతో కలిసి ప్రధానికి లేఖ రాశారు. వీరితో పాటు ఇతర ప్రతిపక్ష నేతలు కూడా ఇదే తరహా డిమాండ్లు చేశారు. టీఎంసీ నేత సుదీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ ఈ దాడి ఘటన భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతోందని, దీనిపై ప్రధాని వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ సైతం ప్రధానికి లేఖ రాస్తూ, ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా ఉందని చాటేందుకు పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

# చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు

మూడవ పేజి తరువాయి

ఈ కార్యక్రమానికి సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే. రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. వీటిని ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి' అని సూచించారు. జూన్-జులైల్లో గ్రామస్థాయి, మున్సిపాల్టీలల్లో డివిజన్ కమిటీలు పూర్తిచేయాలి. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో బూత్ కమిటీలు ఏర్పాటు కావాలి. ఈమేరకు లక్ష్యంగా పెట్టుకోండి. జిల్లా స్థాయి నుంచి పార్టీని గ్రామస్థాయి వరకూ తీసుకువెళ్లే బాధ్యతల్లో మీరు ఉన్నారు. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగాలి. జిల్లా అధ్యక్షుల పాత్ర పార్టీలో చాలా కీలకమైనది. గ్రామస్థాయి బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు ఏర్పాటు అనేది అత్యంత కీలక విధుల్లో ఒకటి. పార్టీలో సమర్థులు ఎవరు, ప్రతిపక్షంలో ఎవరు లీడ్ చేయగలరు అని ఆలోచన చేసి మీకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. మీమీ జిల్లాల్లో పార్టీ మీద మీకు పట్టు ఉండాలి. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషిగా చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది. జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత మీది. మనసా వాచా కర్మేణా అదే తలంపుతో పార్టీని నడపాలి. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో గెలిపించే బాధ్యత మీది. అది మీ ప్రధాన బాధ్యత. దీనికోసం ఏం చేయాలన్నదానిపై మీరు గట్టిగా పనిచేయాలి. జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ప్రతి కమిటీ బలంగా ఉండాలి. ఏదైనా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పనితీరు బాగోలేకపోతే పిలిచి చెప్పగలగాలి. అప్పటికీ పనితీరు బాగోలేకపోతే ప్రత్యామ్నాయం చూడ్డంలో మీ భాగస్వామ్యం కీలకం. పార్టీలో ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పుడు పిలిచి సమన్వయం చేయాల్సిన బాధ్యత మీది. మీ పరిధిలో 7కు ఏడు గెలిపించాల్సిన బాధ్యత మీది. బాధ్యత, అధికారం రెండూ తీసుకోండి.



మీరు సమర్థులని భావించి, మీకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయం చేయడం, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీ నిర్మాణం మీ ప్రధాన బాధ్యత. అలాగే ప్రజా సంబంధిత అంశాల్లో చురుగ్గా ఉండాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది. భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ బయటపడుతుంది. అప్పుడే ఆ బ్యాట్స్‌మెన్ ప్రజలకు ఇష్టుడు అవుతాడు. ఇదికూడా అంతే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనం చేసే పనులవల్ల మనం ఎలివేట్ అవుతాం. ప్రజల దగ్గర, పార్టీలోనూ గౌరవం పెరుగుతుంది. ఇమేజీ పెరుగుతుంది. మన పనితీరు వల్లే మనం మన్ననలను పొందగలుగుతాం. అందరూ ధోనీల్లా తయారు కావాలి. అప్పుడే మీ జిల్లాల్లో ఏడుకు ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలవగలుగుతాం. జిల్లాల్లో ఏ జరిగినా మీరు ప్రజల తరఫున నిలబడాలి.కార్యక్రమాలు చురుగ్గాచేయాలి, ఆయా కార్యక్రమాల్లో పాల్గొనాలి. ప్రజా వ్యతిరేక అంశాలమీద గట్టిగా పోరాటం చేయాలి. లేదంటే పార్టీపరంగా మనం అవకాశాలను కోల్పోయినట్టే. బాధితులకు మనం అండగా ఉండాలి.

మనమంతా రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకోసం పెట్టామనే విషయం మరిచిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు వచ్చిన అవకాశాలను వదిలిపెట్టకూడదు. జిల్లాస్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను మీరు బాగా వెలుగులోకి తీసుకు వస్తేనే ప్రజలకు దగ్గరవుతాం. మనం అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలం. ప్రజలకు మరింత మంచి చేయాలన్న తపన, తాపత్రయం ఉంది కాబట్టే రాజకీయాలు చేస్తున్నాం. నాన్నగారు చనిపోయిన తర్వాత ప్రతి ఇంట్లో నా ఫొటో ఉండాలనుకున్నాను కాబట్టే నేను రాజకీయాలు చేస్తున్నాను. అలాగే ప్రతి జిల్లాల్లో మీ సేవల గురించి మాట్లాడుకోవాలి. రెండు మూడు సంవత్సరాలు అయితే కాని ప్రభుత్వ వ్యతిరేకత సాధారణంగా బయటకు కనిపించదు. కాని ఏడాదిలోపే ప్రభుత్వంమీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ నిర్మాణం పూర్తిచేయాలి. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటుంది. అందరం కలిసికట్టుగా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలి. అందుకనే పార్టీ పరంగా నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేయాలి. గ్రామస్థాయిలోకూడా కమిటీలు, బూత్ కమిటీల ఏర్పాటు పూర్తిచేస్తే పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉన్నట్టు అవుతుంది ప్రతి జిల్లాల్లో పార్టీ నిర్మాణం ద్వారా దాదాపు 12వేల మంది పార్టీ కార్యక్రమాలకోసం మీకు అందుబాటులో ఉంటారు. ప్రతి నియోజకవర్గంలో కూడా దాదాపుగా 1500 మంది ఉంటారు.

మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రైతుల తరఫున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. ఆ మేరకు జిల్లాల్లో రైతులకు అండగా ఉండాలి. రైతుల డిమాండ్లపై పోరాటం చేయాలి.

# మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

మూడవ పేజి తరువాయి



మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# పద్మభూషణ్ అవార్డును అందుకోవడంపై బాలకృష్ణ స్పందన



అమరావతి: ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. దేశ రాజధాని ఢిల్లీలో నిన్న జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. పంచెకట్టులో సంప్రదాయబద్ధంగా హాజరైన బాలకృష్ణ, అవార్డు స్వీకరణ అనంతరం మీడియాతో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ పురస్కారం అందుకోవడం పట్ల బాలకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. తన అభిమానులకు, భారత ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ అవార్డు ఎప్పుడో రావాల్సిందని కొందరు అభిమానులు అభిప్రాయపడుతుంటారని, అయితే తనకు సరైన సమయంలోనే పద్మభూషణ్ వచ్చిందని తాను భావిస్తున్నట్లు బాలకృష్ణ పేర్కొన్నారు. "వరుసగా నేను నటించిన నాలుగు సినిమాలు ఘన విజయం సాధించడం, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించి 15 సంవత్సరాలు పూర్తి కావడం, ముఖ్యంగా నేను సినీ రంగ ప్రవేశం చేసి 50 ఏళ్లు పూర్తయిన ఈ తరుణంలో ఈ పురస్కారం రావడం నాకు ఎంతో ప్రత్యేకం" అని ఆయన వివరించారు.

## మిస్టర్. జయేష్ రంజన్ ఐయాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు



హైదరాబాద్ , ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 29: ప్రభుత్వ - ఇండస్ట్రీ - ఇన్వెస్ట్‌మెంట్ సెల్ యొక్క ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అభియోగాలు మోపిన సందర్భంగా, అలాగే స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ (స్పీడ్) చొరవ. మిస్టర్ ఇ.వి. నరసింహా రెడ్డి ఐఎఎస్ కూడా అదనపు సిఇఒ, ఇండస్ట్రీ - ఇన్వెస్ట్‌మెంట్ సెల్ స్పీడ్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా, ఇద్దరు అధికారులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు, సిఎం రేవంత్ రెడ్డి వారిని అభినందించారు వారు తమ కొత్త బాధ్యతలను ప్రారంభించినప్పుడు అతని శుభాకాంక్షలు తెలియజేశారు .

## గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

**బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్**





లోకల్ గైడ్ న్యూస్ కొత్తూరు: కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈయొక్క సమావేశానికి ముఖ్య నాయకులు గా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య పాల్గొన్నారు. రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడప కీసుకెళ్ళినప్పుడే విజయం సాధిస్తామన్నారు.. కాంగ్రెస్ పై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారు కాబట్టి మనం సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. ఈయొక్క కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి దేవేష్ అశోక్ గౌడ్,బాలాంత్ర మాణిక్యం, రంగాపూర్ అశోక్ గౌడ్, మంగలి రమేష్, సత్యం, శ్రవణ్, చంద్రశేఖర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి,కుమార్, శివలింగం, గణేష్, వనం శ్రీనివాస్, నవీన్, శివ, రఘువేందర్ గుప్తా, హనుమంత్, మోహన్, తదితరులు పాల్గొన్నారు..

## సొంత ఖర్చుతో ట్యాంకర్లను ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

**నాలుగు ట్యాంకర్లను వేసవి పండుగకు నిరంతర ఉచిత నీటి సరఫరా**



లోకల్ గైడ్ న్యూస్ తెలంగాణ కొత్తూరు: కొత్తూరు మండలం ఎస్ బి పల్లి గ్రామంలో వేసవి పండుగ సందర్భంగా ప్రజలకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ఉచిత నీటి సరఫరా చేస్తామని మాజీ జెడ్పీటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. పండగ సందర్భంగా గ్రామంలో నీటి కొరత రాకుండా ఉండేందుకు నిరంతర నీటి సరఫరకు నాలుగు ట్యాంకర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. నీటిని వృథా చేయవద్దని అవసరమైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరిగూడెం పాండు, నాయకులు ఎమ్‌పి నరసింహ, అంబటి నరసింహ, జెక్కిష్టయ్య, బుడుగు అంజనేయులు ఎమ్మే పాండు, మహేందర్, మహేందర్ రెడ్డి, కుమార్, అంబటి రమేష్, ఎమ్మే పాండు, శ్రీశైలం, బొల్లు కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య**







లోకల్ గైడ్ చౌదర్ గూడ: చౌదర గూడ మండలం రావిరాల గ్రామంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు దీపు యాదయ్య ఆధ్వర్యంలో గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య నాయకులు గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, చేవేళ్ల సెల్ రాష్ట్ర కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు కూడా పాల్గొన్నారు. రావిరాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, రేషన్ షాప్ ను సందర్శించి వివరాలు సేకరించారు. విష్ణువర్ధన్ రెడ్డి , అందె బాబయ్య,సుధాకర్ రావు ఇరువురు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి పూర్తి నిధులు కేంద్ర ప్రభుత్వం నిదులే అని అన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం లబ్ది దారులకు కలిసి నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను వివరించారు. రేషన్ షాప్ లో అంత్యోదయ పథకం ద్వారా 35 కిలోల బియ్యం, ప్రతి ఒక్క లబ్ది దారునికి 5 కిలోల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వానివే అని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిదులే కాబట్టి గ్రామంలో ప్రతి లబ్దిదారునికి తెలియజేయాలని కార్యకర్తలకు పిలునిచ్చారు. వచ్చేవి స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో బిజెపి జెండా ఎగురావేయాలని అన్నారు. ఈయొక్క కార్యక్రమలో బిజెపి నాయకులు బోయ కుర్మయ్య, పసుపుల ప్రశాంత్,కొండ శ్రావణ్,గొల్ల రాజు, అనిల్, రాజు, పరిగి శివ కుమార్, విటలయ్య, సత్యం, ఇస్తారయ్యలక్ష్మయ్య, చెనగాళ్ల యాదగిరి,చిల్ల రమేష్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, బండ గోధుమరాసి మల్లేష్, దశరథం, చిల్ల తిరుపతయ్య, పవన్ కుమార్, శ్రీను, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జన సమితి లక్ష్యం

**టీ జె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు**




లోకల్ గైడ్: శంకరపట్నం: తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే తెలంగాణ జన సమితి లక్ష్యం అని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. టీజెఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో టీజేఎస్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ మోరె గణేష్ తో కలిసి ఉచిత అంబలి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజల కోసం, ప్రగతి కోసం, అంతం కోసం టీజేఎస్ ఏర్పడిందని, రాష్ట్ర ఏర్పాటు ఫలాలు ప్రజలందరికీ దక్కడానికిని, రాజ్యాంగం లో పొందుపర్చబడ్డ రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వం లో అలుపెరుగని కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మోరె గణేష్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తా నని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అడక్ కమిటీపార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ యువజన సమితి జిల్లా నాయకులు నెలవేణి రమేష్ రజక సంఘం మానకొండూర్ నియోజకవర్గం ఇన్చార్జి నాంపెల్లి శంకరయ్య సామాజిక కార్యకర్త మవూనూరు గణేష్ గాజుల శ్యామ్ దాసరపు శివ సాయి కోరపల్లి శివ ప్రసాద్ అంతడుపుల తిరుపతి ఆశా వర్కర్ జహీదాబేగం తదితరులు పాల్గొన్నారు

# భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం

### అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



లోకల్ గైడ్,నిజామాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని బోధన్ ఎమ్మెల్యే పి . సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఆడిటోరియం హాల్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని, భూభారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రధానంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని అన్నారు . ఏ విధంగా చూసినా ఇది రైతులకు వారి భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించేలా అన్ని అంశాలను పొందుపర్చారని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. కాగా, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తొలి విడతగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 మంది చొప్పున నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు అందరూ ఇళ్లను నిర్మించుకునేలా వారికి తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా నామమాత్రపు రుసుముతో ఇసుక సరఫరా అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ధరణి వల్ల పరిష్కారం కాని అనేక భూ సంబంధిత సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం జరిగేలా ప్రభుత్వం ఈ నూతన చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. ధరణిలో ఉన్న భూముల రికార్డులను భూభారతిలో నమోదు చేస్తారని అన్నారు. భూమి వివరాలు ఏమైనా తప్పుగా నమోదైతే, భూ భారతి చట్టం అమలులోకి వచ్చిన ఏడాది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే, జూన్ మాసాలలో నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ అన్ని రెవెన్యూ గ్రామాలలో అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, భూ సమస్యలు కలిగిన రైతులు ఈ సదస్సులలో అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ లు తమతమ స్థాయిలో విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. వీటిపై రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని వివరించారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలోనే భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. అంతేకాకుండా భూమి వివరాలు, హద్దులను స్పష్టంగా సూచించేలా భూ పటం (సర్వే మ్యాప్)ను పట్టా పాస్ బుక్కులలో పొందుపరుస్తారని అన్నారు. భూమి హక్కుల రికార్డులు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ఇదివరకు అమలులో ఉన్న ధరణి చట్టంలో ఎవరైనా తమ రికార్డులను కనిపించకుండా చేసుకునే విధానం ఉండేదని, ప్రస్తుత భూ భారతి చట్టంలో హక్కుల రికార్డు పారదర్శకంగా ఉంటుందన్నారు. ఎవరైనా సర్టిఫైడ్ కాపీలు కావాలంటే భూ భారతిలోని ఫారంలో రూ.10 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని, తహశీల్దార్ సర్టిఫైడ్ కాపీలు జారీ చేస్తారని సూచించారు. గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్లను ప్రభుత్వం నిర్వహిస్తుందని, భూమి హక్కుల రికార్డుల్లోని వివరాలను ఈ రికార్డులో ఆన్ లైన్ ద్వారా పొందుపరుస్తారని తెలిపారు. మ్యుటేషన్ చేసిన ప్రతిసారి ఆన్లైన్ లో గ్రామ లెక్కల్లో మార్పులు జరుగుతాయని, ప్రతి సంవత్సరం డిసెంబరు 31వ తేదీన గ్రామ రెవెన్యూ రికార్డులను ప్రింట్ తీసి భద్రపరుస్తారని అన్నారు. ఏటేటా రిజిస్టర్ల వివరాల అప్ డేట్, నిర్వహణ వల్ల భూముల వివరాలు పక్కాగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలైన తర్వాత గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ నిలిచిపోయిందని, తిరిగి ప్రస్తుతం భూభారతి తో మళ్లీ రికార్డుల నిర్వహణ జరుగుతుందని వివరించారు. మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ లలో అధికారులు ఎవరైనా కావాలని తప్పిదాలకు పాల్పడితే, అలాంటి వారిపై కేసులు నమోదు చేసేలా భూభారతి చట్టంలో నిబంధనలు పొందుపర్చారని, తద్వారా పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే, సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సదస్సులో భూభారతి చట్టంపై రైతులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.ఏ.అంటే ఫ్లవర్ అనుకుంటిరా..? -నాకు తెలియకుండానే నా పరిధిలో అభివృద్ధి పనులా..?



**మంత్రి తుమ్మల..!**

అశ్వరావుపేట (లోకల్ గైడ్): ఎమ్మెల్యే అంటే ఫ్లవర్ అనుకొంటిరా..? ఏమి..? ఫైర్ అంటూ ఆర్.అండ్ బి శాఖాధికారుల తీరుపై స్థానిక అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ తీవ్ర ఆగ్రహంతో ఫైర్ అయ్యారు. మండలంలోని పూసుకుంట ,కటుకూరు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏకంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎదురు గానే గాంభీర స్వరంతో రవాణాశాఖ అధికారుల తీరుపై ఎమ్మెల్యే జారె ఆగ్రహించారు. కొండ రెడ్ల గిరిజన గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు ,ప్రారంభోత్సవాలు చేయాల్సి ఉంది. ఐతే షెడ్యూల్ ప్రకారంగా మూడు హై లెవల్ బ్రిడ్జి పనులను ప్రారంభించాల్సి ఉంది. తదుపరి మరికొన్ని సంక్షేమ పథకాలను కొండరెడ్లకు పంపిణీ చేసే విధంగా షెడ్యూల్ తయారు చేశారు. ఇంతవరకు మాత్రమే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు తెలిసిన సమాచారం.

15 కోట్ల వ్యయంతో 10 కి.మీ.బీటి రోడ్డు పనుల కు శంఖుస్థాపన :

వినాయకపురం ఆర్ అండ్ బి రోడ్ నుండి పూసుకుంట ,కటుకూరు మీదుగా రాచన్నగూడెం వరకు 15కోట్ల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణ పనులను శంఖుస్థాపన చేయాలని ఎమ్మెల్యేను కోరగా తన షెడ్యూల్ లో లేకుండా ఎలా చేయాలని ప్రశ్నించారు. తన నియోజకవర్గ పరిధిలో తనకు తెలియకుండా అభివృద్ధి పనులా.. ? అంటూ ఆర్ అండ్ బి అధికారుల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అంటే మీకు లెక్కలేదా..? ఈ ప్రాంతం ఎమ్మెల్యే ని నేను అంటూ తీవ్ర మనస్థపం చెందారు. సారీ సార్. మీరంటే గౌరవం , కానీ నేను రాను : వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాలా ఓపికగా ఎమ్మెల్యే జారె ను బ్రతిమాలుతూ ,చేయి పట్టుకొని తన కారులో తీసుకువెళ్ళే ప్రయత్నంలో , సారీ సార్ .మీరంటే నాకు చాలా గౌరవం ఉంది. ఓ ఎమ్మెల్యే కు కనీస సమాచారం లేకుండా తన పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే ఇంకా నేనెందుకు సార్ .మిగతా కార్యక్రమాలకు నేను రాను ,మీరే చేసుకోండి అంటూ తీవ్ర మనస్థాపం చెందారు. ఐనప్పటికీ తుమ్మల పెద్దమనసుతో జారె ను విడవకుండా సర్దుబాటు చేసి కార్యక్రమంలో పాల్గొనే విధంగా సముదాయించారు. తుమ్మల కారులో తీసుకొని వెళ్ళడంతో 15కోట్ల బిటి రహదారి పనులకు శంఖుస్థాపన లు చేయకుండా నే ముందుకు సాగారు. దీంతో బిటి రోడ్డు పనులు నిలిచినట్లైంది

## విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్ 4000 వేల కోట్ల ను తక్షణమే విడుదల చేయాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి పత్రం**



ఖమ్మం- (లోకల్ గైడ్): ఖమ్మం జిల్లా కలెక్టర్ మూజామ్మిల్ ఖాన్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతిపత్రాన్ని అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతా విద్యార్థుల బకాయి స్కాలర్షిప్స్ నీ వెంటనే చెల్లించాలని , విదేశీ విద్యా పథకానికి అప్లై చేసుకున్న విద్యార్థుల స్కాలర్షిప్స్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో నేడు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమ్మాని నిర్వహించడం జరిగింది అన్ని వారు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులను నిర్లక్ష్యం చేసింది అన్ని బీసీ , ఎస్సీ , ఎస్టీ , ఈ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే అమలులోకి తీసికువచ్చింది అని కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదని అన్నారు . 3సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల 4000 వేల కోట్ల స్కాలర్షిప్స్ తక్షణమే చెలించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలోమహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ , ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య , ఖమ్మం పార్లమెంట్ ఇండిపేడెంట్ అభ్యర్థి ఎస్ కె రసూల్ , కేతనబోయేన నాగయ్య , సతీష్ , జానీపాషా తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు .

## కోలూర్ లో ముమ్మరంగా ఉపాధిహామీ పనులు...



నిర్మల్ (లోకల్ గైడ్ తెలంగాణ) నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని కోలూర్ గ్రామంలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి,గ్రామంలో దాదాపు 400 మంది ఉపాధి కూలీలు కూలీలు పనిచేస్తున్నారని ఫీల్డ్ పోత్తన్న తెలిపారు,నాతోబా గుట్ట పై సి.సి.టి పనులు చురుకుగా సాగుతున్నాయి,ఉదయం 7:00 గంటల నుండి 11:00 గంటల వరకు కూలీలు పనులు చేసి ఇంటికి వస్తున్నారు,మండలంలో ఉపాధి పనులు మొగిలి,తానూర్,ఎల్వత్, వాడోన,ఎల్వి తదితర గ్రామాలలో జరుగుతున్నాయి,అధికారులు ఎప్పటికప్పుడు ఉపాధి పనులపై పర్యవేక్షణ చేస్తూ పై అధికారులకు తెలియజేస్తారు,ఎంపీడీవో నసిరోద్దీన్,ఏపీవో శివలింగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, కార్యదర్శి తిరుపతి రెడ్డి పనులను తనిఖీలు చేసారు..

## ఆదివాసీలను కించపరిచే విధంగా మాట్లాడితే నీ సినిమా చరిత్రను తొక్కిపడేస్తాం ఖబర్దార్ ఔరంగజేబు విజయ్ దేవరకొండ.



భద్రాచలం (లోకల్ గైడ్ ) భద్రాచలం లోఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అత్యవసరంగా సమావేశంలో మాట్లాడుతూ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర ఆదివాసీల చరిత్రను విమర్శిస్తే నీ సినిమా చరిత్రను తలకిందులుగా పాతాళానికి తొక్కవలసి ఉంటుంది ఖబర్దార్ ఔరంగజేబు విజయ దేవరకొండ నీకు ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాల గురించి ఏమి తెలుసు ఈ ప్రపంచానికి ఐక్యతను సమైక్యతను సంస్కృతిని సాంప్రదాయాలను నేర్పింది నోరు పూసింది ఆదివాసీలే ఆయుర్వేద మూలికల వైద్యంతోనే సైన్స్ రంగాన్ని పునాది వేసింది ఆదివాసీలే అంతెందుకు నువ్వు కూడా నీ అభివృద్ధి చెందిన జాతని చెప్పుకునే నువ్వు కూడా ఆదిమానవుల మూలాల నుంచే అభివృద్ధి చెందిన అని చెప్పుకునే అప్పర్ క్యాస్ట్ గా వచ్చావు నీ మూలాలు మర్చిపోయి నిన్ను నువ్వే విమర్శించుకునే స్థాయికి ఎదిగా ఉంటే నువ్వు అభివృద్ధి చెందినట్లు అభివృద్ధి అనే ముసుగు వేసుకున్నట్టు తెలుసుకో ముందు. 500 సంవత్సరాల క్రితం సెన్స్ లేకుండా ట్రైబుల్స్ కొట్టుకున్నారని మీరు అన్నారు ఓకే కానీ నాడు సెన్స్ లేకుండా కొట్టుకున్న ఆధిపత్యం గుంపు మేలు కోసం తగల లాభాల కోసం కొట్టుకున్నారు ట్రైబ్స్ కానీ సైన్సు స్పేస్ రంగాలు అభివృద్ధి చెందిన ఈ కాలంలో దేశాలు దేశాలు ఎందుకు కొట్టుకుంటున్నాయో దాన్ని మీరు వివరించగలరా ఆఫ్ చేయగలరా? అది చేతగాని మీకు 500 సంవత్సరాల నాటి ఆదివాసీల ఐక్యతను చరిత్రను గురించి మాట్లాడే అర్హత లేదు నీకు కనుక తక్షణమే క్షమాపణ చెప్పాలి లేకుంటే నీ దిష్టిబొమ్మలను ప్రతి ఓడలు తగలబెడతామని హెచ్చరించారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మూతబడిన 2 బార్ల కేటాయింపు ఖరారు - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం- (లోకల్ గైడ్): లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన 2 బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి





జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి గుండవరం రాజేశ్వర రావు లను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు, వీరు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



మిడ్జిల్ ఏప్రిల్29:(లోకల్ గైడ్): మిడ్జిల్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త బరిగెల వెంకటయ్య ప్రమాదవశత్తు గాయపడి ఎస్ వి ఎస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి మంగళవారం ఆసుపత్రి కి చేరుకొని పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులను కోరారు. పార్టీ ప్రభుత్వపరంగా వెంకటయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంటా బరిగె ల శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## ఇందిరమ్మ కమిటీ పేరుతో అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తాం

### బిజెపి నాయకుల హెచ్చరిక



లోకల్ గైడ్, శంకరపట్నం: ఇందిరమ్మ ఇళ్ల పేరిట వేసిన కమిటీ అర్హుల లబ్ధిదారులకు అన్యాయం చేస్తే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు ఎంపికలో ఇందిరమ్మ కమిటీ పేరుతో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ కేవలం ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ నాయకులు సిఫారసు చేసిన జాబితానే అధికారులు సర్వే చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ ఇండ్లు మంజూరు చేస్తామని చేసిన వాగ్దానం రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ గ్రామాలలో ఏ ఒక్క ఇల్లు మంజూరు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీని నమ్మి సామాన్య ప్రజలు ఇల్లు వస్తుందని ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అలాంటి సామాన్యులను సంవత్సర కాలంగా ఊరిస్తూ తీర ఇడ్లు ఇచ్చే సమయానికి సవ లక్ష కొర్రీలు పెడుతూ వారి ఆశలపై నీళ్లు చల్లుతుందని పేర్కొన్నారు. కొలతల సాకుతో సైతం సామాన్యులకు ఇండ్లను దూరం చేసే ప్రయత్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే చేసినప్పుడే అధికారులు తప్పుల తడకగా జాబితా తయారు చేశారని గతంలో గ్రామసభలలో ప్రజలు నిలదీయడంతో సవరించి మళ్ళీ గ్రామసభలు పెడతామని ఇప్పటివరకు గ్రామ సభలు పెట్టలేదని అర్హులైన వారిని కూడా ఎల్ వన్, జాబితాలో కాకుండా ఎల్ టు, ఎల్ త్రీ,జాబితాలో చేర్చి అర్హులు లబ్ధి పొందకుండా చేశారని, అధికారులు కూడా కాంగ్రెస్ నాయకుల కనుసన్నలో నివేదికలు తయారు చేసి పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని లేని పక్షంలో మండలంలోని అర్హులైన లబ్ధిదారులతో పెద్ద ఎత్తున మండల కార్యాలయాల ను,ముట్టడి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల రాములు, దాసరపు నరేందర్, బిజిలి సారయ్య, చెర్ల శ్రీనివాస్, గూళ్ళ రాజు, గుర్రం శ్రీనివాస్, అమరగొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు నర్సింగ్ కాలేజ్ విద్యార్థి నుల దుర్మరణం



జోగులాంబ గద్వాల జిల్లా, (లోకల్ గైడ్ ): జిల్లా కేంద్రంలో బిఎస్సి నర్సింగ్ కాలేజీ చేస్తున్న విద్యార్థినులపైకి ఓ బొలెరో వాహనం దూసుకెళ్ళి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థినులు దుర్మరణం చెందగా మరో విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మక్తల్ కు చెందిన జి. మహేశ్వరి, వనపర్తి జిల్లాకు చెందిన మనిషా శ్రీ, ఇంకొంతమంది విద్యార్థినిలు జిల్లా కేంద్రంలోని పాత ఎస్పీ ఆఫీసులో ఉన్న నర్సింగ్ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్నారు. రోజు మాదిరిగానే సాయంత్రం కాలేజీ ముగించుకొని గద్వాల పట్టణంలోని హాస్టల్ కు బయలుదేరారు. జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డ్ సర్కిల్లో మహేంద్ర షో రూమ్ ఎదురుగా బస్సు కోసం వెయిట్ చేస్తుండగా నిల్చున్న విద్యార్థినులపై ఎర్రవల్లి నుండి గద్వాల పట్టణంలోకి వస్తున్న బొలెరో వాహనం విద్యుత్ స్తంభం, అక్కడే పానిపూరి బండిని ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడ నిలుచున్న ఓ బాలుడు పై గ్యాస్ సిలిండర్ ఆయిల్ పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి హుటాహుటిన చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు జి మహేశ్వరి మనిషా శ్రీలు మృతి చెందినట్లు నిర్ధారించారు. వారిని మార్చిలో భద్రపరిచారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, పోలీస్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరకు చేరుకొని జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య ఆసుపత్రి దగ్గరకు చేరుకొని బాధితులను పరామర్శించారు. బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని పరార్ లో ఉన్న డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గద్వాల పోలీసులు తెలిపారు.





## సీసిఎస్ పోలీసులను అభినందించిన ఎస్పీ




భద్రాద్రి కొత్తగూడెం లోకల్ గైడ్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ఈనెల 26న ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఆంధ్రా-ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా,విక్రయించినా,కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది రవి,విజయ్,రామకృష్ణ,భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

## చీకటి పడితే ఈ రహదారి గుండా నడవలేని దుస్థితి

### చౌదరిగూడెం 1వ వార్డు నుంచి 10వ వార్డుకు రోడ్డు వేయండి

### ఎమ్మెల్యే చొరవ చూపి... రోడ్డును సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలి.



లోకల్ గైడ్ చౌదరి గూడా: చౌదరిగూడెం గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సి.సి రోడ్డు తమ కలగానే మిగిలిపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని 1వ వార్డులోని శివాజీ చౌరస్తా నుంచి 8వ వార్డులోని పాత రైస్‌మిల్ వరకూ రహదారి తీవ్ర స్థాయిలో గుంతల మాయంగా మారిందని, చినుకు పడితే రాకపోకలకు అంతరాయాలు ఏర్పడుతున్నాయి. కాలినడక కొనసాగించడానికి కూడా తీవ్రమైన ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని,వలువార్ల అధికారులకు వినతి పత్రాలు విన్నవించిన ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడంతో 10వ వార్డులోని దళితులు సహా స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.చీకటి పడితే రోడ్డంతా గుంతలతో ఉంటుంది. కాలి బాట కూడా కనిపించదు. పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్న పరిస్థితి ఏర్పడిందని తమ గోడును వెలిబుచ్చారు.ఈ రహదారి ద్వారా మాత్రమే 10వ వార్డు ప్రజలు తమ గ్రామంలోని ప్రధాన కేంద్రాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. పైగా, ఇది పూర్వం జిల్లేడు సంస్థానానికి చెందిన కొందుర్గ్ గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంగా వినియోగించబడిందని,ఇప్పుడు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు అంటున్నారు.ప్రభుత్వం మారింది... శాసనసభ సభ్యులు మారారు... కానీ గ్రామానికి న్యాయం మాత్రం జరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ చొరవతో తమకు రోడ్డు మంజూరు అయ్యేలా చూడాలని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ రోడ్డు సౌకర్యం వంతంగా తీర్చిదిద్దాలని , విద్యార్థులకు వృద్ధులకు ఇబ్బందులు తలెత్తకుండా మేలు కలిగేలా చూడాలని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లాలో భ్రూణ హత్యలు జరగకుండా చూడాలి..జిల్లా వైద్యాధికారి

### "పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం అడ్వైజరి కమీటి మీటింగ్ " - కమిటీ చైర్మన్ డా. బి. కళావతి బాయి



ఖమ్మం- (లోకల్ గైడ్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో "పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం అడ్వైజరి కమీటి మీటింగ్ " ను కమిటీ చైర్మన్ డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలోనిర్వహించారు. సమావేశంలో ఆడపిల్లల నిష్పత్తి, భ్రూణ హత్యలు, స్కానింగ్ చేస్తున్న ప్రైవేట్, ప్రభుత్వ ఆసుత్రుత్రుల రిజిస్ట్రేషన్, రినివల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్, స్కానింగ్ చేస్తున్న డాక్టర్లు క్వాలిఫైడ్ అవునా, కాదా? ఫామ్ ఎఫ్, ఫామ్ జి ల వెరిఫికేషన్ లతో పాటు స్కానింగ్ ఎందుకు చేస్తున్నారు, ఎన్నిసార్లు చేస్తున్నారు అనే అంశాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. జిల్లాలో ఎట్టిపరిస్థితుల్లోను భ్రూణ హత్యలు జరగడానికి వీలు లేదని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేసే సెంటర్లను వెంటనే తగిన ఆధారాలతో సీజ్ చేస్తామని, ఎంతటివారైనా ఊరుకునేది లేదని, జిల్లాలో 0-5 వయస్సు గల ఆడపిల్లల నిష్పత్తి చాలా ఘోరంగా వుందని, ఆడ మగ ఇద్దరూ సమానమే నని, ఇద్దర్ని సమానంగా పెంచి పోషించి మంచిగా చదివించాలని, ఆడపిల్లలు సమాజంలో ప్రేమను పంచే దయామయులని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే సర్వం కోల్పోయినట్లే నని, ఆడపిల్లల్ని కాపాడే విషయంలో డాక్టర్లు ప్రధాన పాత్ర పోషించాలని, మొదటి కాన్పులో ఆడపిల్ల పుట్టిన తల్లితండ్రులకు మంచి కౌన్సిలింగ్ ఇచ్చి రెండవకాన్పులో ఎవరు పుట్టినా మానసికంగా ఆందోళన చెందకుండా వారికి అవగాహన కల్పించాలని, గర్భంతో వున్న ప్రతి స్త్రీ ఆడపిల్లకు జన్మ నివ్వడం గర్వంగా భావించాలని, జిల్లాలో మన గౌరవనీయ కలెక్టర్ ఆడపిల్ల పుడితే ' బంగారు తల్లి జన్మించిందని ' ఆ ఇంటికి కలెక్టర్, జిల్లా అధికారులు వెళ్లి సంబరాలు చేస్తున్నారని, ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలని, లింగనిర్ధారణ చేస్తున్న, అబార్షన్లు చేస్తున్న సెంటర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టి నిరంతరం నిఘా పెంచి చట్టం ద్వారా శిక్షలు పడేలా చేస్తామని, సేవ్ గర్ల్ చైల్డ్ స్లైడ్స్ ను సినిమా హాల్స్ లో ప్రదర్శించాలని, జిల్లాలో ప్రముఖ కూడళ్లలో సేవ్ గర్ల్ చైల్డ్ హెూర్డింగ్స్ ను ఏర్పాటు చేయాలనీ, మొబైల్ స్కానింగ్ సెంటర్లను జిల్లాలో నిషేదించామని, ఎవరైనా మొబైల్ స్కానింగ్ మెషిండ్లతో కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలనీ, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, సమాజంలో ఆడపిల్లలు పుట్టడానికి, పెరగడానికి, చదువుకోడానికి, వారికి రక్షణ కల్పించడానికి ప్రభత్వం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నదని, అధికారులు ప్రజల భాగస్వామ్యం కోరుతున్నారని, గ్రామాల్లో ప్రథమ చికిత్స చేస్తున్నవారు పి.సి.పి.ఎన్.డి.టి. చట్టవ్యతిరేక పనులు చేసినట్లైతే కఠినంగా శిక్షించబడుతారని, ఆడపిల్లల శాతం పెరగడానికి అందరం ప్రతిజ్ఞ చేద్దామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం అడ్వైజరి కమీటి చైర్మన్ డా. కళావతి బాయి తెలిపారు. సమావేశంలో డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ, ప్రోగ్రాం అధికారి డా. సైదులు, గైనకాలజిస్ట్, హెచ్.ఓ.డి. డా. యామిని, జాగృతి ఎన్.జి.వో. ఇంచార్జి కుమిదిని, డెమో వి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యం డి సలీమ్.



నల్లగొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ): 139 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా వారసత్వంగా నిర్వహిస్తున్న మేడే ఉత్సవాలను నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యం.డి సలీం కోరారు. మంగళవారం సుందరయ్య భవన్లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా మార్చారని, బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణకు పూనుకుంటున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి వేసే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా మే 20వ తేదీన పది ట్రేడ్ యూనియన్లతో కలిసి దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ సమ్మెను ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక సంఘాలన్నీ సంయుక్తంగా జయప్రదం చేయాలని కోరారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు శక్తులకు అప్ప చెబుతుందని అన్నారు. జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రజలకు రక్షణ కల్పించలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ తొలగించి ఉగ్రవాదాన్ని అరికడతామని చెప్పిన బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ విషయంలో ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కాశ్మీర్ ప్రజల మధ్యన మతచిచ్చు రగిలించేలా పరిస్థితిలు తీసుకొస్తున్నారన్నారు. జమ్మూ కాశ్మీర్ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర%శీ% పై ఉందన్నారు. కేంద్రంలో మోడీ తన సొంత ఎజెండా ఆర్ఎస్ఎస్ ఎజెండా ను అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాడు అన్నారు. రాజ్యాంగంలోని చట్టాలను సమూలంగా మార్చివేసి లౌకిక విధానాల సూత్రాలను మార్చి వేస్తున్నారన్నారు. ప్రజల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 1 నుండి 20వ తేదీ వరకు మేడే ఉత్సవాలు నిర్వహిస్తామని మే 1వ తేదీన ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహిస్తామన్నారు. కార్మిక వ్యతిరేక విధానాల ను ప్రతిఘటన తెలియజేస్తూ మే 20 న నిర్వహించే జాతీయ సమ్మెకు ప్రతి ఒక్క కార్మికుడు మద్దతు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, అవుట రవీందర్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కార్యదర్శి వెరికృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ కోశాధికారి పాలడుగు వెంకటేశం ఉపాధ్యక్షుడు పందుల లింగయ్య, సహాయ కార్యదర్శి జీడిమెట్ల నరసింహ కమిటీ సభ్యులు పేర్ల రమేష్ శ్రవణ్ కుమార్ బరిగుల వెంకటేశం తదితరులు ఉన్నారు.

## కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్...!

- ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా లేక ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...?
- పింక్ కలర్ షర్ట్ వేసుకుంటే చాలు....మీరు వారికి ధరణి చట్టాన్ని చట్టం చేశారు
- అనాలోచితంగా .... ఆర్భాటంగా ధరణిని తీసుకొచ్చారు
- మేము తీసుకొచ్చిన భూ భారతి చట్టం పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ న్యాయం చేస్తుంది
- ధరణితో వచ్చిన నష్టాన్ని... కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు



ఖమ్మం- (లోకల్ గైడ్): నేలకొండపల్లి : మొన్న వరంగల్ లో జరిగిన ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోంది అని మాట్లాడారు కేసీఆర్ . ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా...! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా...? ఎందుకు అని అడుగుతున్నాను అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం అనాలోచితంగా ... ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు. ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక... ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

### దమ్మపేట మండలంలో పర్యటించిన తెలంగాణ వ్యవసాయ చేనేత మార్కెటింగ్ జౌళి శాఖల మాత్యులు

## తుమ్మల నాగేశ్వరరావు. స్థానిక,శాసనసభ్యులు జారె ఆదినారాయణ



దమ్మపేట, లోకల్ గైడ్ లేలంగాణ: అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం,గిరిజన గ్రామాలైన పూసుకుంట కట్కూరు గ్రామాలను సందర్శించి ఇటీవలే నిర్మించిన మూడు బ్రిడ్జిలు ప్రారంభించారు. అదేవిధంగా వినాయకపురం ఆర్ అండ్ బి రహదారి నుంచి రాచన్నగూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భాగంగా పూసుకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటూ గిరిజనులను అన్ని రంగాలలో ముందు ఉంచటానికి ప్రత్యేక చొరవ తీసుకుందని,దానికి అనుగుణంగానే శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆశయాలు అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి పట్ల వారి ఆలోచనలకు అనుగుణంగా తాను ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు కేటాయించి,అన్ని విధాల మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,గతంలో ఈ ప్రాంతాన్ని వ్యవసాయరంగ ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఉచితంగా బోర్లు మోటార్లు మంజూరు చేసి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించిందని,ఐటీడీఏ ద్వారా ఈ గిరిజన గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించబోతున్నామని తెలియజేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని గతంలో ఈ గిరిజన గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి స్థానికంగా ఉన్న సమస్యలు గుర్తించి గెలిచిన వెంటనే ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలకు అందించటం జరుగుతుందని, గిరిజనుల అభివృద్ధి కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని దానికి అనుగుణంగానే ఈ గ్రామాలకు రహదారులు వంతెనలు వ్యవసాయరంగా అభివృద్ధి తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన, ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సారధ్యంలో అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా సద్వినియోగం చేసుకుని అన్ని రంగాలలో ముందుండాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు మంజూరైన టెంట్ హౌస్,డీజే సిస్టం,తేనెటీగల పెంపకం, యూనిట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డీవో బి మధు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, వివిధ శాఖల ముఖ్య అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు స్థానిక గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది

## ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మోమిన్ పేట్/వికారాబాద్ జిల్లా: లోకల్ గైడ్ తెలంగాణ : వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా 44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికలు ముందుకు రావాలని, ప్రభుత్వం వారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపు తో పాటు సబ్సిడీ ప్రోత్సహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది మంత్రి తెలిపారు.





రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ... వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తూ గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధిని చేసుకుంటున్నామని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ... వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వేనెంబర్ 174 మరియు 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. రాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రెండేళ్లలో కనీసం 5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకున్నాం. జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూపాయలు 20 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, టిజిఐఐసి జోనల్ మేనేజర్ కవిత, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి లతో పాటు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లోకల్ గైడ్ ఎఫెక్ట్....!

### క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు.

### -లోకల్ గైడ్ వార్తకు స్పందన.






నేలకొరిగిన ఘాజీపూర్ క్రీడా ప్రాంగణం బో

వర్షం ప్రభావానికి ఇరిగి కింద పడ్డ బోర్డు.

లోకల్ గైడ్/పెద్దేముల్: బుధవారం భయంకరంగా వీచిన గాలివాన బీభత్సానికి క్రీడా ప్రాంగణం విరిగి కింద పడింది. పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామానికి చెందిన క్రీడా ప్రాంగణ గుర్తుగా క్రీడా ప్రాంగణ బోర్డును గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఏర్పాటు చేశారు. బుధ భయంకరంగా కురిసిన అకాల వర్షానికి, బీభత్సమైన గాలి ప్రభావంతో క్రీడా ప్రాంగణం బోర్డు విరిగి పడింది. దీంతో సంబంధిత అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణం బోర్డును మళ్ళీ కింద పడకుండా గ నిర్మించాలని ఘాజీపూర్ గ్రామస్తులు వేడుకుంటున్నారు.

లోకల్ గైడ్/తాండూర్: ఈనెల 19న “నేలకొరిగిన క్రీడా ప్రాంగణం బోర్డు” అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి, అధికారులు స్పందించి.. క్రీడా ప్రాంగణం బోర్డును సిమెంటు, ఇసుక, కంకర సాయంతో గట్టిగా గుంత తవ్వి బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో ఘాజీపూర్ గ్రామానికి చెందిన యువకులు హర్షం వ్యక్తం చేశారు.

# లోకల్ గైడ్ ఎఫెక్ట్....!

### స్పందించిన అధికారులు

### ఒరిగిన విద్యుత్ స్థాంభం ను సారి చేసిన వైన్యం



లోకల్ గైడ్ తెలంగాణ, తాండూరు టౌన్ : ఎప్పటికైనా ప్రమాదమే నా..? అనే శీర్షిక లోకల్ గైడ్ తెలంగాణ దిన పత్రిక లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. తాండూరు పట్టణం ప్రధాన రహదారి పై ఓ విద్యుత్ స్థంభం ప్రమాదకరంగా మారింది. తాండూరు నుండి చించొలి వెళ్లే రోడ్డు మార్గ మధ్యలో ఉన్న ఓ విద్యుత్ స్థంభం ప్రమాదకరంగా ఒరిగింది. దింతో లోకల్ గైడ్ తెలంగాణ పత్రికలో వార్త ప్రచురుంచడం తో అధికారులు స్పందించి ఒరిగిన విద్యుత్ స్థంభం ను సారి చేశారు.



లోకల్ గైడ్ తెలంగాణ

www.localguidenews.com

Page 5 - 29 Apr 2025

ప్పటికైనా ప్రమాదమేనా...?

ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభం

పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

లోకల్ గైడ్ తెలంగాణ, తాండూరు టౌన్ : తాండూరు పట్టణంలో ప్రధాన రహదారిపై ఒరిగిన విద్యుత్ స్తంభం. తాండూరు నుండి చించోలి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభాలలో ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు నేలకొరుకుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అసలే వాతావరణ మార్పులతో ఈదురు గాలులు వీస్తూ వర్షాలు కురుస్తున్న సమయంలో..... జరగరాని ప్రమాదం జరిగితే ఎవ్వరు బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోజుకు వేల సంఖ్యలో వాహనాలు తిరిగే ప్రధాన రహదారి పై విద్యుత్ స్తంభం ఒరిగి ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించకుండా... ఎలాంటి ప్రమాదం జరగకముందే తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పారిశ్రామిక రంగం యువతి యువకులకు ఉపాధి అవకాశం

### తెలంగాణ అగ్రగామిగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



వికారాబాద్ :లోకల్ గైడ్ తెలంగాణ : వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా 44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఎన్కతల గ్రామంలో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటికొక ఉద్యోగం ఇస్తానని భరోసా ఇచ్చారు. పరిశ్రమల స్థాపనాలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతో గాను దుదపడుతుందని దుద్దిల్ల పారిశ్రామిక శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్కతల మాజీ గ్రామ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ చిట్టి మల్లారెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరోత్తమ్ రెడ్డి, డి సి సి బి డైరెక్టర్ కిషన్ నాయక్ నాయకులు గ్రామ ప్రజలు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పోలీస్ జగన్ నాథ్ రెడ్డి నాయకులు బోయ శ్రీశైలం తలారి రామచంద్రయ్య,డప్పు పోచయ్య మ్యాతరి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సు



లోకల్ గైడ్ దోమ : పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం దోమ మండల కేంద్రంలోనీ రైతు వేదిక ప్రాంగణంలో రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు తమ భూమిపై ఎలాంటి సమస్యా ఉన్న భూభారతి చట్టం ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. ఇన్ని రోజులు రైతులు తమ భూములను ఆన్లైన్ ద్వారా కట్టుకున్న భూ సమస్యలను పరిష్కరించు కోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో దోమ మండల ఎమ్మార్వో పురుషోత్తం, డిప్యూటీ తహశీల్దార్ నర్సింలు, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

### కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి



లోకల్ గైడ్ తెలంగాణ, కొందుర్గు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని రూపొందించిందని భూ సమస్యలపై రైతులకు అవగాహనపరిచేందుకు గాను బుధవారం కొందుర్గు మండలానికి జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి రానున్నారని తెలిపారు. భూభారతి అవగాహన సదస్సును కొందుర్గు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వెనకాల రైతు వేదిక దగ్గర నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్నికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ హాజరవుతున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, ఎన్ఎస్ యుఐ నాయకులు, రైతులు, రైతు సంఘాల నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, మహిళా సంఘాల సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజల భూ సమస్యల కు శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి

- భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్.
- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు పాల్గొనడం జరిగింది.

భద్రాచలం (లోకల్ గైడ్ ): తెలంగాణ న్యూస్:రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలం పట్టణంలోని రైతు వేదికలో భూభారతి పోర్టల్ అమలులో భాగంగా భూభారతి చట్టం -2025







అవగాహన కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మరియు శిక్షణ కలెక్టర్ శర్మతో కలిసి భూభారతి చట్టం అమలుపై రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిదని, భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని, అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందని అన్నారు.అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం-2025 ప్రకారము భూమి హక్కులు మరియు భూ సమస్యల సత్వర పరిష్కారం జరగడానికి అవకాశం ఉందని, మారుమూల ప్రాంత గిరిజన రైతులు మీ యొక్క భూ సమస్యలను ఈ భూభారతి చట్టం ద్వారా శాశ్వతంగా పరిష్కారం చేసుకోవచ్చని రైతులకు సూచించారు. తప్పనిసరిగా మారుమూల ప్రాంత గిరిజన రైతులు ఈ భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు సంబంధిత రెవెన్యూ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని, భూ సమస్యల విషయంలో అధికారులు ఎవరైనా సహకరించకపోతే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి కానీ, నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాసరావు, రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 2న జరగబోయే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మహాసభను జయప్రదం చేయండి

### గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు.



భద్రాచలం (లోకల్ గైడ్) :భద్రాచలపట్టణంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశం ఆ సంఘం భద్రాచలం మండల అధ్యక్షులు కాట సత్యం అధ్యక్షతన నిర్వహించారు.మంగళవారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశమునకు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు( బివి ఆర్) వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. అనంతరం, ఆ సంఘం వ్యవస్థాపకులు బి.వి.ఆర్ మాట్లాడుతూ,సమాజ ఆరోగ్య స్థాపన కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు అమోఘమని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివి రావు కొనియాడారు.వచ్చే నెల మే 2న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఏరియా ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ యందు నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ కు ప్రతి మండలం నుండి గ్రామీణ వైద్యులు తరలి రావాలని, సభను జయప్రదం చేయాలని, భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు అయన పిలుపునిచ్చారు. పాల్వంచ కేంద్రంగా జరగనున్న మహాసభలో రానున్న రోజుల్లో ఆర్ఎంపీ, పి ఎం పి వ్యవస్థఎలాఉండబోతుంది.ఎలా ఉండాలి. గ్రామీణ వైద్యుల వృత్తి భద్రత కోసం ఏమి చేయాలి. ఏం చేస్తే ప్రభుత్వాలు ఆర్ఎంపీ వ్యవస్థకు గుర్తింపు కల్పిస్తాయి, ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే మనం ఏం చేయాలి.అనే ప లు తీర్మానాలతో ఈ మహాసభ కొనసాగుతుంది. ఇట్టి మహాసభకు ఆ సంఘం రాష్ట్ర నాయకులు, పెద్దలు, ప్రముఖులు, ప్రసంగిస్తారని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల కు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్ఎంపీల,పీఎంపీల ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా , ప్రభుత్వ యం ఎస్ జి ఓ నెబర్,428 ద్వారా ఆర్ఎంపి పి ఎంపీలకు పారామెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగులు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.తర్వాత ప్రభుత్వాలు మమల్ని పట్టించుకోలేదని అరబిపి ఎంపీలకు ప్రభుత్వాలు గుర్తింపు ఇచ్చే అంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రి పగలనకా వైద్య సేవలు అందిస్తు సమాజ ఆరోగ్య స్థాపన కోసం కృషి చేస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.యే ప్రభుత్వము అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వల దృష్టికి గ్రామీణ వైద్యుల ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకువెళు న్నామని,గత 35 సంవత్సరాలుగా ఆర్ ఎం పి, పి ఎంపీ లను ప్రభుత్వాలు గుర్తించాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ఇప్పటివరకు ప్రభుత్వాలు గుర్తింపు కల్పించాలని కోరుతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని, నిలిపిపోయిన పారా మెడికల్ ట్రైనింగ్ కేంద్రాలు తిరిగి ప్రారంభించాలని, పా రా మెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసిన ఆర్ఎంపి,,పీ ఎంపీలకు వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎన్,ఎం సి,టీఎంసీ అధికారులు ఆర్ ఎం పీ, పి ఎంపీల పై దాడులు నిర్వహించకుండ ప్రభుత్వం సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభకు సంబంధించిన బ్రోచర్లను వస్తున్నా అవస్థాపకులు బివిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, సత్యం కాట, ప్రధాన కార్యదర్శి ఆర్, వెంకటేశ్వర్లు వెంకట్ రమేష్, కే రమేష్, మేరీ, మోహన్ రావు, ఏ, మధు,మధుమోహన్, కే, మోహన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ లీకైన ఘటనలో 6 గురువ్యక్తులకు గాయాలు ఇద్దరు మృతి..

ఖమ్మం- (లోకల్ గైడ్): గ్యాస్ లీకైన ఘటన ఖమ్మం జిల్లాలో దిగ్భ్రాతికి గురి చేసింది. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడం ఆ కుటుంబాన్ని శోక సంద్రంలో ముంచేసింది. కుటుంబం మొత్తం హాస్పిటల్ పాలవ్వడమే కాకుండా వేసవి సెలవులకు మేనమామ ఇంటికి వచ్చిన చిన్నారులు సైతం గాయాలపాలై ఆర్తనాదాలు చేయడం చూపరులను కలచి వేస్తోంది. వివరాల్లో కెళితే ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన ఉట్టికొండ వినోద్ (29) ఇంట్లో గ్యాస్ సిలిండర్ ఖాళీ అవడంతో మంగళవారం గ్యాస్ సిలిండర్ కోసం తల్లాడ గ్యాస్ ఏజెన్సీకి వెళ్ళాడు.అయితే వినోద్ సతీమణి గ్యాస్ వచ్చేసరికి ఆలస్యం అవుతుందని అప్పటికే కట్టెల పొయ్యిపై వంట ప్రారంభించింది. గ్యాస్ సిలిండర్ తీసుకొని ఇంటికి చేరిన వినోద్ సిలిండర్ వంట గదిలోకి తీసుకొచ్చి రెగ్యులేటర్ అమర్చే క్రమంలో సిలిండర్ క్యాప్ తీయడంతో ఒకే సారి సిలిండర్ లోని గ్యాస్





లీకై పైకి తన్నుకొచ్చి ఇల్లంతా వ్యాపించింది. వినోద్ క్యాప్ ను తిరిగి పెట్టడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకుండా ఒకే సారి గ్యాస్ తీవ్ర వత్తిడితో పైకి ఎగసిపడడంతో వినోద్ ప్రయత్నాలు ఫలించలేదు. అప్పటికే వంట చేసే క్రమంలో ఇంట్లో కట్టెలపొయ్యి వెలిగించి ఉండడంతో లీకైన గ్యాస్ కు మంటలు అంటుకొని ఇంట్లో ఉన్న వినోద్ తల్లి సుశీల (70), కుమారులు వరుణ్, తరుణ్, మేనకోడళ్లు ఇద్దరు మొత్తం ఆరుగురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. వినోద్ తల్లి సుశీల ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో మృతి చెందగా, కుమారుడు తరుణ్ హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్ కు తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సెలవులకు వచ్చి గాయాలపాలైన మేనకోడళ్లు.. వేసవి సెలవులు కావడంతో మేనమామ ఇంటికి వచ్చిన వినోద్ చెల్లెలు కూతుళ్ళు గ్యాస్ లీకైన ప్రమాదంలో 80 శాతం గాయాలపాలవడం ఆ కుటుంబాన్ని కలచి వేస్తోంది. ఉదయం సమయం కావడంతో అప్పుడే స్నానాలు చేసి ఇంట్లోకి వచ్చిన వినోద్ కుమారులు వరుణ్, తరుణ్, ఇద్దరు మనవరాళ్ళకు నాయనమ్మ ఒళ్ళు తుడిచి బట్టలు వేసే క్రమంలో ప్రమాదం జరగడంతో, పిల్లలకు ఒంటిపై బట్టలు వేయకుండానే ప్రమాదం బారీన పడడంతో గాయాల తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చొరవ తో బాధితులను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తున్నారు. బాదితుల కుటుంబ సభ్యుల పిర్యాదుతో తల్లాడ పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.బాదితులను పరామర్శించిన సత్తుపల్లి ఎమ్మెల్యే .. గ్యాస్ లీకై ఒకే కుటుంబంలో ఆరుగురు వ్యక్తులు గాయాలపాలై ఇద్దరు మృతి చెందిన ఘటనలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాదితులను మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. ఘటన పై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రభుత్వాసుపత్రి ఆర్.ఎం. ఓ. రాంబాబు, ఇతర వైద్యలతో మాట్లాడి బాదితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు. మృతులకు ఆత్మ కు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సంతాన్ని వ్యక్తం చేశారు. బాదితులకు సానుభూతిని తెలుపుతూ, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## చెరువు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



లోకల్ గైడ్ దోమ: దోమ మండల పరిధిలోని బాస్పల్లి గ్రామంలోని కొత్త చెరువు పునరుద్ధరణ పనులకు సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో స్థానిక నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అనంతయ్య, చెన్నయ్య, ఇరిగేషన్ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భారత నిర్మాణం

## ఎన్నికల మార్పులు మరియు వక్ఫ్ చట్టం సవరణలు

సంస్కరణల దిశగా ప్రజాస్వామ్యతంగా అడుగులు వేస్తున్న భారత ప్రభుత్వం. ప్రజలందరూ సమిష్టిగా కలిసి నిర్ణయాలు తీసుకొని దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి దేశ ప్రజలందరికీ ఒక ఆమోదయోగ్యమైనటువంటి చట్టాలను రూప కల్పన చేయడానికి భారత్ సిద్ధమైంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటే ఏమిటి? వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే భావన దేశంలో పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని సూచిస్తుంది. ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రాలు విడివిడిగా ఎన్నికలు నిర్వహించడంవల్ల ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది, అభివృద్ధి పనులు ఆటంకం కలుగుతాయి, మరియు రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికల మూడ్‌లో ఉంటాయి. అసెంబ్లీల మరియు లోక్‌సభ వ్యవధి సరిగ్గా కలిపేలా సమన్వయం వక్ఫ్ చట్టం అనేది ముస్లిం సమాజానికి చెందిన సంపత్తుల పరిరక్షణ, నిర్వహణ కోసం రూపొందించబడిన చట్టం. 1995 లో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్టానికి కొన్ని సవరణలు ఇటీవల ప్రభుత్వ ప్రతిపాదించబడ్డాయి. ఆస్తుల ఆదాయాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగం వక్ఫ్ బోర్డులకు అధిక అధికారాలు వక్ఫ్ ఆస్తుల వివరాల డిజిటలైజేషన్ భూవివాదాలపై వేగంగా పరిష్కారం కోసం ప్రత్యేక ట్రైబ్యూనల్స్ ఇతర మతాలు సైతం ఇలాంటి చట్టాల కోసం డిమాండ్ చేస్తున్నాయి ప్రస్తుత చట్టం ప్రబల అధికారాలను వక్ఫ్ బోర్డులకు ఇస్తుండటంపై విమర్శ వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశ అభివృద్ధికి ఒక దిశగా సాగుతుంటే, వక్ఫ్ సవరణ చట్టం ముస్లిం సమాజ ఆస్తుల పరిరక్షణకు కీలకంగా మారుతోంది. అయితే, ఈ రెండింటి అమలు విషయంలో ప్రజాభిప్రాయం, రాజ్యాంగబద్ధ మార్గదర్శకాలు అనుసరించడం అత్యంత అవసరం. ఇకనైనా దేశంలో ఉన్న ప్రజలందరూ దేశ ప్రగతి కోసం, దేశ గౌరవం కోసం నిత్యం శ్రమించి దేశాన్ని ప్రపంచంలో అగ్ర పదంలో నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉన్నది.ఒకే దేశం ఒకే చట్టం ఒకే పరిపాలన విధానాన్ని అమలులోకి తీసుకురావడానికి ప్రజలందరూ సమ్మతిని వ్యక్తం చేస్తే భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తుంది.

## నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు



నిర్మల్ (లోకల్ గైడ్ తెలంగాణ): నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని భైంసా నిర్మల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు .చేపట్టిన రైడ్ లో ఒక వ్యక్తి 1 కేజీ 140 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనపరచుకొని మంగళవారం మధ్యాహ్నం సుమారు 2 గం.ల ప్రాంతములో భైంసా టౌన్ ఎస్ఐ కే.గణేష్, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్, పోలీస్ సిబ్బంది ప్రమోద్,శరత్, హరిబాబు,బాలాజీ,రెవెన్యూ సిబ్బంది,నిర్మల్ జిల్లా క్లూస్ టీం లు సంయుక్తంగా నిర్వహించిన రైడ్ లో భాగంగా నిషేదిత గంజాయి అమ్ముతున్న ముజామ్మిల్ హుస్సేన్ (33) అనే వ్యక్తి, ఇంతకుముందు పవార్ వాడి, మలేగామ్ మహారాష్ట్ర కు చెందిన ఒక వ్యక్తిని పట్టుకున్నారు. నిందితుడు తన చేతిలో ఒక తెల్లటి కవర్ కలిగి పోలీస్ వాహనాలను చూసి పారిపోతుండగా పోలీసులు అతన్ని వెంబడించి పట్టుకొని వారిని అధినంలోకి తిసుకొని అతని వద్ద నుండి సుమారు 1 కేజీ 140 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనపరచుకొని అతడిని జుడీష్యల్ రిమాండుకు పంపించారు.

## జిహెచ్ఎంసి ఆర్ వి కర్ణన్ ని పుష్పగుచ్చాలు ఇచ్చి నీలోఫర్ అండ్ నీలోఫర్ తరపున సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్ వాళ్ళ స్టాప్ , జిహెచ్ఎంసి ఆఫీసులో కలిసి అభినందనలు చెప్పారు.



హైదరాబాద్, ప్రతినిధి (లోకల్ గైడ్): మొన్నటి వరకు వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ గా ఉన్న ఆర్ వి కర్ణన్, గ్రేట్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పదవి చేపట్టినర అని మెడికల్ అండ్ హెల్త్ లో ఎంత మంచి పేరు ఉందో అంతకంటే మంచి పేరు రావాలని అవసరమైతే నిలోఫర్ ఆసుపత్రి చుట్టూ ఆయన సేవలు కావాలని మేము రిక్వెస్ట్ చేస్తాము. అని అని డాక్టర్ రవికుమార్ చెప్పారు గ్రేట్ హైదరాబాద్ ప్రజలు నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు బస్తీల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని బస్తీల ప్రజలు కోరారు.

## అంబేద్కర్ ఆశాల సాధనలో....

## మే 7న అంబేద్కర్ 12 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ

### నవపేట్ మండలంలో గోడపత్రికలను విడుదల చేసిన దళిత సంఘాల నాయకులు



వికారాబాద్ జిల్లా: లోకల్ గైడ్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ గోడల పోస్టర్ ను మంగళవారం నాడు నవపేట్ మండల కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ను విడుదల చేశారు .వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో 12 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మే 7న ఘనంగా ఆవిష్కరించనున్నారు. అంతటి గొప్ప కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు దళిత సంఘాల నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరూ ఆహ్వానితులే.. దళిత సంఘాల నాయకులు అణగారిన వర్గాలకు బిఆర్ అంబేద్కర్ నిలువెత్తు రూపం అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమ సమాజాన్ని నిర్మించిందని, అంబేద్కర్ వారసులుగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో మరి ఎక్కడలేని విధంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని రూపొందించారు. భావితరాలకు అంబేద్కర్ ఆశలను అందించే విధంగా నిర్మాణం చేశారు. బడుగు బలహీన వర్గాలను ఇతర వర్గాల స్థాయికి తీసుకెళ్లిన ఘనత బి ఆర్ అంబేద్కర్ కె దక్కుతుందని దళిత సంఘాల నాయకులు అన్నారు. 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని మే 7న వికారాబాద్ లో ఘనంగా ఆవిష్కరించనున్న శుభ సందర్భంలో ఆయన విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం

### - టియుడబ్ల్యుజె (ఐజెయు) నేతలతో మంత్రి పొంగులేటి



ఖమ్మం- (లోకల్ గైడ్): రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం హెలిప్యాడ్ వద్ద మంత్రి పొంగులేటికి వినతిపత్రాన్ని అందజేశారు.అక్రడేషన్ల గడువు పూర్తి అయ్యి పది నెలలు పూర్తి అయినప్పటికి ఇంకా కొత్త అక్రిడేషన్ల కార్డులను మంజూరు చేయకపోవడంపై మంత్రి స్పందిస్తూ కొత్తగా అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటిని ఏర్పాటు చేయగా ఆ కమిటి నివేధిక ను కూడా అందజేసిందని, ఆ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ నివేధకంపై ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు,ఇళ్ళ స్థలాలు ఇతరాత్ర సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో కూడా సమావేశం అవుతామన్నారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పలు సమస్యలను మంత్రి ద్రష్టికి తీసుకేళ్ళారు.గత 60 సంవత్సరాలలో జర్నలిస్టుల వృత్తి నిర్వహణకు సంబంధించి అనేక కమిటీలను, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకుందని అయితే గత పదేళ్ల కాలంలో అవి సరిగ్గా అమలు కాకుండా పోయాయని వీటన్నిటినీ సరిదిద్ది జర్నలిస్టులు, మీడియా సంస్థలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించవలసిందిగా కోరారు . తెలంగాణ స్టేట్ లెవెల్ మీడియా అక్రెడిటేషన్ కమిటీ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ.వేజ్ బోర్డు సిపార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ.జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ లను అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న మాదిరిగా లిజర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ ను సమర్ధవంతంగా అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఖమ్మం నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం " స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి"కి 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అనాటి మంత్రి వర్గం తీర్మాణం చేసి జీవోలను కూడా వెలువరించాయి.కావున స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే సోసైటికి అప్పగించే విధంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయగా దానికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గుర్తింపు పొందిన యూనియన్ లతో సమావేశం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్, సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, జనార్ధనాచారి, పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, మేడి రమేశ్, కళ్యాణ్, గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆమోదయోగంగా భూ భారతి చట్టం



లోకల్ గైడ్,కామారెడ్డి: రైతులకు ,సామాన్య ప్రజలకు అర్ధయ్యే విధంగా అందరికి ఆమోదయోగంగా భూ భారతి చట్టం తయారు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూ భారతి 2025 చట్టం ప్రజలకు అర్ధమయ్యే విధంగా, 18 రాష్ట్రాలు పర్యటించి 9 నెలలపాటు మేధో మధనం చేసి అధికారులు, మేధావుల సలహాలతో రూపొందించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో తీసుకువచ్చిన ధరణి చట్టంలో నిబంధనలు లేవని తెలిపారు. నూతనంగా తీసుకవచ్చిన భూ భారతి గూర్చి అసెంబ్లీ లో చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం 50 సంవత్సరాల పాటు నిర్వహి చాలని తెలిపారు. 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం గురించి అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని 4 జిల్లాల్లోని ఒక్కో మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రజల సమస్యలపై దరఖాస్తులు తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. అందులో భాగంగానే ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని లింగంపేట్ మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఇప్పటివరకు 20 గ్రామాలలో సదస్సులు నిర్వహించి 3400 కు పైగా అభ్యర్ధన దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. తరతరాల నుండి సాగుచేస్తున్న భూ యజమానులకు పాసుపుస్తకాలు జారీచేయడం, తప్పులుగా నమోదు చేసిన పేర్లు సరిచేయడం, ప్రోహిబిటేడ్ భూములు సరిచేయడమే భూ భారతి చట్టం ఉద్దేశ్యమని తెలిపారు. తహసీల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే విధంగా, ఆర్డీఓ ఇచ్చిన తీర్పులో అన్యాయం జరిగితే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చుని తెలిపారు. అధికారులు తప్పులు చేస్తే చర్యలు తప్పవని అన్నారు. రాష్ట్రంలో 10956 గ్రామాలకు త్వరలో గ్రామ రెవిన్యూ అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1000 మంది సర్వేలను నియమించడం జరుగుతుందని తెలిపారు. యెల్లారెడ్డి నియోజక వర్గం లింగంపేట్ మండలంలోని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూములు సర్వే చేసి పాస్ బుక్కులో ఎక్కించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15 నాటికి అన్ని మండలాల్లో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ నియోజక వర్గంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతీ నియోజక వర్గంలో 3500 ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రానున్న 4 ఏళ్లలో 20 లక్షల ఇళ్లకు శ్రీకారం చుదుతున్నామన్నారు.

జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో భూ భారతి చట్టం విప్లవాత్మకమైన చట్టమని అభివర్ణించారు. ధరణీ వలన భూ స్వాములకు లాభమయ్యిందని తెలిపారు. భూ భారతి చట్టం వలన పేద వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం తో పాటు రూల్స్ పెట్టడం జరిగిందన్నారు. గ్రామ పరిపాలనాధికారులను ప్రభుత్వం నియమిస్తున్నదని తెలిపారు. ధరణీ వలను ప్రజలు సమస్యలను ఎదుర్కొన్నారని, ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని తెలిపారు. భూ భారతి రెండంచెల వ్యవస్థ అని, పేద వర్గాల వారికి న్యాయ సహకారం అందించడం జరుగుతుందని వివరించారు. వారసత్వం, అసైన్మెంట్, దేవాలయ భూములకు ఈ చట్టం వలన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి, పైలెట్ ప్రాజెక్ట్ కింద లింగం పేట్ మండలంలో చేపడుతున్న కార్యక్రమ వివరాలు వివరించారు. అంతకుముందు మంత్రికి హేలీ ప్యాడ్ వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేష్ చంద్ర, సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా గ్రంధాలయ అధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# గడపగడపకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ నినాదం

### -కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యత

### -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




వనపర్తి ఏప్రిల్ 29 లోకల్ గైడ్ న్యూస్: గాంధీ అహింసవాదాన్ని అంబేద్కర్ ఆశయ సాధనను రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని భావించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంత ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్ సాక్షిగా జై భీమ్ అన్న పదాన్ని అవమానపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త కీర్తిశేషులు గద్దర్ అన్న కుమార్తె వెన్నెలమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోను కాకూడదని ఎమ్మెల్యే సూచించారు. కుటుంబ పార్టీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి పోతుంటాయి కానీ కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై విషప్రచారం చేసే వారికి బుద్ధి చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను ఇంటింటికి చేరవెయ్యాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, తాగునీటిపరంగా, వ్యవసాయపరంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, రోడ్ల నిర్మాణం పరంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు లాంటి అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ధరణి పోర్టల్తో అందిన కాడికి భూ కబ్జాలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ప్రతి రైతు సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఒకేరోజు 1000 కోట్ల పనులకు గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టామని మరికొద్ది రోజుల్లోనే మరో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురాబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.





నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం సభ ప్రాంగణం నుంచి భగీరథ చౌరస్తా మీదుగా వివేకానంద చౌరస్తా మీదుగా రాజీవ్ గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు వారు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం భారీ ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మ జాన్ మొహమ్మద్ నసీర్ సంజీవ్ ముదిరాజ్ గౌరీ సతీష్ తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్య నాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ధనలక్ష్మి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్, సేవాదల్ జిల్లా అధ్యక్షుడు జానకి రాముడు, మాజీ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వనపర్తి కి నేడు రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ రాక

-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వనపర్తి ఏప్రిల్ 29 లోకల్ గైడ్ న్యూస్ : వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం మంత్రి వనపర్తి జిల్లాలో పాల్గొననున్న కార్యక్రమం ప్రదేశాలను, హెలిపాడ్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి భవనం, అధ్యాపకుల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. మండల అభివృద్ధి కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడే రేవల్లి, ఎదుల, శ్రీరంగాపూర్ గ్రామ పంచాయతీ భవనములకు శంఖుస్థాపన చేయనున్నారు. కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలోఆధునీకరించిన బి.సి. బాలుర కళాశాఖ వసతి గృహం, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చెరువు సుందరీకరణ ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో రైతులకు భూ భారతి చట్టం పై అవగాహన ఆదస్సు, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకోవాలని బాధ్యతలు అప్పగించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, పి.డి. హౌసింగ్ పర్వతాలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## భూ వివాదాల పరిష్కారానికి 'భూభారతి' దోహదం:

**అందకూరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్ (లోకల్ గైడ్ తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండలంలోని అందకూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై అధికారులు రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ చట్టం ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల క్రమబద్దీకరణకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. మే 01నుండి అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, రైతులు తమ భూ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు అవకాశం కూడా ఉందని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవోలు విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని, ఏవైనా అభ్యంతరాలుంటే రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. దీనికోసం రెండంచెల అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తామని చెప్పారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ కేటాయించి, స్పష్టమైన హద్దులు, భూ పటాలతో కూడిన పట్టా పాస్‌బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డులు పారదర్శకంగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలుతో గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో వచ్చిన అంతరాన్ని భూభారతి పూడ్చిపెట్టిందని, ఇకపై ప్రతిసారి మ్యుటేషన్ జరిగినపుడే గ్రామ లెక్కల్లో మార్పులు ఆన్ లైన్ లో నమోదు కానున్నాయని వివరించారు. ఈ చట్టం అమలుతో వారసత్వ భూముల బదలాయింపు, పట్టాదార్ పాస్ పుస్తకాల మార్పిడి, పట్టాలలో తప్పుల సవరణ వంటి సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రజలు తమ వివిధ భూ సమస్యలను కలెక్టర్ కు వివరించారు. తహసిల్దార్ పరిధిలో పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే విచారించి పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఇతర సమస్యలను భూ భారతి చట్టం ప్రకారం పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో లింబాద్రి, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదా కారణాలపై ప్రత్యేక దృష్టి

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల... తల్లి దండ్రులకు కౌన్సిలింగ్**



నిర్మల్ ఏప్రిల్ 29 (ప్రజా లక్ష్యం ప్రతినిధి): ఇటీవల జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ పై రోడ్డు ప్రమాదాలపై రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగానే ఆదివారం మైనర్ డ్రైవింగ్ ల మీద స్పెషల్ డ్రైవ్ చేసి జిల్లాలో సుమారుగా 100 కేసులు బుక్ చేయటం విదితమే. సోమవారం జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయం లో 91 మైనర్లకు 107 మంది తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి లు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాత్రి వేళల్లో హోటళ్లలో , డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే గతం లో దాబా లాపై ఆకస్మిక తనిఖీ నిర్వహించటం జరిగింది. అదేవిధంగా ఆదివారం మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవింగ్ చేయటం జరిగింది. తల్లిదండ్రులకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్ద ని అందుకే ఇప్పుడు రెండు సార్లు కౌన్సిలింగ్ ఇచ్చి వాహనాలు ఇస్తున్నామని మరల ఇలా తప్పు చేస్తే తల్లిదండ్రుల మీద వాహన యజమానులమీద చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వటం వల్ల వారికి అకస్మాత్తుగా అడ్డు వచ్చిన వాహనాలను తప్పించే విషయంలో సమయ స్ఫూర్తి ఉండదని అప్పటికప్పుడు ఆలోచించి వాహనాన్ని తప్పించలేరు కనుక ఎదురుగా వచ్చిన వాహనాలను ఢీకొట్టి ఎదుట వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని వీడియోల ద్వారా చూపించారు . గతంలో మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వటం వల్ల జరిగిన రోడ్ ప్రమాదాల్లో నష్టపోయిన వారి గురించి, వారి కుటుంబం ఎలా నష్టపోయింది అనే విషయాలను కూలంకషంగా వివరించారు. రోడ్ ప్రమాదాల్లో నష్టపోయిన వారి గడాల ఆధారంగా తీసిన కొన్ని షార్ట్ ఫిలిం లను చూపించారు. వాహనాలు మైనార్లకు ఇవ్వటం, ఇస్తే చట్టపరంగా ఎటువంటి చర్యలు తీసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆర్.ఐ లు రాం నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ, ఆర్.ఎస్ఐ లు, పట్టుబడిన మైనర్లు , వారి తల్లిదండ్రులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తుసుకోవాలని, ఎస్పీ. రోహిత్ రాజు ఐపిఎస్



దమ్మపేట, లోకల్ గైడ్ తెలంగాణ: అశ్వారావుపేట నియోజక వర్గం, దమ్మపేట మండలం, దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. కోడిపం దాలు, పెకాట, బెట్టింగులు, లాంటివి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతరరాష్ట్ర దొంగల మూటపై కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడిపై కృషి చేయాలనీ అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలు చెపట్టాలని సూచించారు. పెండింగ్లలో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తెలిపారు. పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులను సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్ళు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు చేపట్టాలని, సూచించారు. సైబర్ నేరగాళ్ళ బారిని పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తుతస్తాయేలో ప్రచారం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, సి ఐ. నాగరాజు రెడ్డి. దమ్మపేట, ఎస్సై. సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**




హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ నాగరాజు.

హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి లోని సాయిరాం గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు ఆర్డీవో, తహసిల్దార్ వివరించారు.

ఈ సందర్భంగా అవగాహన సదస్సులో పాల్గొన్నరైతులు, ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ముద్రించిన కరపత్రాలను చదివి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కొద్ది రోజుల్లోనే ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునేందుకు భూభారతి చట్టం ద్వారా అవకాశం ఉందన్నారు. తప్పుగా ఏవైనా పాస్ బుక్కులు ఇచ్చినట్లయితే వాటిని క్యాన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ వరకు పహాణీల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉందన్నారు. భూభారతి చట్టంలో ముఖ్యమైన అంశం అప్పీలు వ్యవస్థ అని పేర్కొన్నారు. భూ సమస్యలు ఉన్నట్లయితే వాటిపై అప్పీలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. 90% భూ సమస్యలు జిల్లాలోనే పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం కల్పించిందన్నారు. 15 రోజుల్లో భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భూభారతి చట్టంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన నడికూడ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, హరీష్, ఊమిక కు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా భూభారతి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలి

**భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేసే ప్రభుత్వ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద.**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయడానికి ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ, సాగునీటిపారుదల, కుడా, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని జల సౌదలో భద్రకాళి చెరువు పూడికతీత పనులపై రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం విధితమే. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా అధికారులతో కలిసి భద్రకాళి చెరువు పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత మట్టిని డంపింగ్ చేసేందుకు ప్రతిపాదిత డంపింగ్ స్థలాలను కలెక్టర్లు అధికారులు పరిశీలించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో ఇరు జిల్లాల కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో భాగంగా బ్లాకుల వారీగా మట్టిని తీసి బయటకు పంపించాలన్నారు. గడువులోగా పూడికతీత మట్టి తరలింపునకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. చెరువు మట్టిని డంపింగ్ చేసేందుకు నగరం చుట్టుపక్కల ఉన్న అనువైన స్థలాల జాబితాను రెవెన్యూ అధికారులు వెంటనే సాగునీటి పారుదల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాల్లో చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయాలన్నారు. జూన్ 15వ తేదీ నాటికి చెరువు పూడికతీత పనులు ఆఖరి గడువుగా ఉన్నందున, గడువులోగా పూడికతీతం మట్టి తరలింపు ప్రక్రియ మరింత వేగవంతంగా సాగాలన్నారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో గడువులోగా భద్రకాళి చెరువు మట్టి పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తమ పొలాల్లోకి చెరువు మట్టిని తీసుకెళ్లేందుకు ఆసక్తి ఉన్న రైతులు సాగునీటి పారుదల శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ,వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్ సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నూతన భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు మంగళవారం, దంతాలపల్లి మండల కేంద్రం శ్రీ సాయి బాలాజీ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ నూతన భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని, రైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణా మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. మరిపెడకు వంద పడకల ఆస్పత్రి, డోర్నకల్ నియోజకవర్గంలో కోటి 50 లక్షలతో ఆస్పత్రులు,అంతర్గత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వడ్డీ లేని రుణాల కింద కేవలం దంతాలపల్లి అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు, రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ద్వారా వారి దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది. గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు. ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించిందన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, మాట్లాడుతూ గత ధరణి పోర్టల్, నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు. మొదటి దశలో మహబూబాబాద్ జిల్లాలో దంతాలపల్లి మండలం భూభారతి చట్టం అమలు పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక అయినందున ఆదిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహామూర్తి, డిపిఓ విజయనిర్మల, స్థానిక తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి,ఎంపిడిఓ వివేక్ రామ్, ఏఎంసి చైర్మెన్ బట్టు నాయక్, పిఏసిఎస్సీ చైర్మెన్ రామ్మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ కోసం, అర్హులైన ఇల్లు లేని పేద వారిని గుర్తించండి

-స్పెషల్ సెక్రెటరి హౌసింగ్ డిపార్ట్మెంట్ ఐ ఏ ఎస్ వి.పి గౌతమ్



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొన్న అర్హులైన పేదలందరికి ఇళ్లను ఇవ్వటం జరుగుతుందని హౌసింగ్ బోర్డు సెక్రటరీ, ఐ ఏ ఎస్ విపి. గౌతమ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లో భాగంగా తుక్కుగూడ మునిసిపాలిటి పరిధిలో మంగళవారం 8వ వార్డ్ మంఖాల్, 10 వ వార్డు తుక్కుగూడ, మహేశ్వరం మండలంలోని సిరిగిరి పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అయన స్వయంగా పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపిక తీరు, ఇంత వరకు సేకరించిన లబ్ధిదారుల వివరాలు ఇంటిఇంటికి తిరిగి తనిఖీ చేసారు. అదేవిధంగా ఈ సందర్భంగా స్పెషల్ సెక్రెటరి లబ్దిదారులతో మాట్లాడాడు. ఇట్టి పరిశీలనలో లబ్ధిదారుల యొక్క కుటుంబ ప్రస్తుత నివాస స్థితిగతులు, వారి ఆర్థిక పరిస్థితులు, లబ్దిదారుల ఎంపిక వివరాలను అడిగి తెలుసుకోన్నారు. నిజమైన లబ్దిదారుల ఇంటి దగ్గరే అధికారులు వచ్చి వాళ్ళ వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా అర్హులైన ఇల్లు లేని పేద వారిని గుర్తించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఐ ఏ ఎస్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఖచ్చితమైన సర్వే చేసి ప్రభుత్వానికి మరియు జిల్లాకి మంచి పేరు తీసుక రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ధరావత్ చంప్లా నాయక్, ఏ.వాణి కమిషనర్ తుక్కుగూడ మునిసిపాలిటి, టి.సైదులు, తహసీల్దార్ మహేశ్వరం మండలం, కే.శైలజ రెడ్డి, ఎంపీడీఓ మహేశ్వరం మండలం, రామ్ ప్రసాద్ వెరిఫికేషన్ అధికారులు, మునిసిపల్, మండల సిబ్బంది పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్ బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 29:- జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్ మంగళవారం ఉదయం బాధ్యతలను స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా నియమితులయ్యారు. బదిలీ పై వెళుతున్న కమిషనర్ కె. ఇలంబర్తి నుండి ఆర్ వి కర్ణన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సేవలందించిన ఆర్.వి. కర్ణన్, హైజీన్ ప్రమాణాలను ఉల్లంఘించిన రెస్టారెంట్లు, పబ్‌లు, ఐస్‌క్రీమ్ పార్లర్లు వంటి ఆహార సంస్థలపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా దాడులు నిర్వహించి, ప్రజలలో ఆహార భద్రతపై అవగాహన పెంచారు. జిహెచ్ఎంసి కమిషనర్ గా కొనసాగిన కె. ఇలంబర్తి, జిహెచ్ఎంసి కమిషనర్‌గా తన పదవీకాలంలో నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పౌర సేవల మెరుగుదల కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో ఏం ఏ యు డి కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా, నూతన కమిషనర్ కు అదే విధంగా బదిలీ పై వెళుతున్న ఇలాంబర్ది కి జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు..



## తెలంగాణ పోలీస్ కంప్లైంట్ 30 చైర్మన్ జస్టిస్ శివశంకర్ రావు

హైదరాబాద్ ప్రతినిధి ( లోకల్ గైడ్ తెలంగాణ ) ఏప్రిల్ 29:రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జస్టిస్ శివ శంకర్ రావు

## తిరుమలలో గదుల బుకింగ్ ఇంత సులభమా?



**(లోకల్ గైడ్):అమరావతి,:** శ్రీవారి భక్తులకు తిరుమల కొండపై గదులు దొరకడం అసాధ్యమనే ప్రచారం చాలా మంది భక్తుల్లో ఉంది. కానీ, తితిదే అధికారులు మాత్రం అలాంటిదేమీ లేదని సులభంగానే గదులను బుక్ చేసుకోవచ్చని చెబుతున్నారు. ఈ విషయంపై తితిదే అధికారులు ఒక వీడియోను కూడా షేర్ చేశారు. ఇందులో తిరుమలలో అందుబాటులో ఉన్న గదులను ఎలా బుక్ చేసుకోవచ్చో వివరించారు. ఈ వీడియో ప్రకారం.. తిరుమలకు వచ్చిన భక్తులు గదుల కోసం తిరుమల బస్టాండ్ దగ్గర ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ (సీఆర్ఓ)కు వెళ్లి అక్కడ ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, దర్శనం టిక్కెట్, మొబైల్ నంబర్ తదితర వివరాలతో ఒక దరఖాస్తు ఫామ్‌ను నింపాల్సి ఉంటుంది. ఆ తర్వాత కార్యాలయ సిబ్బందికి దాన్ని అందిస్తే వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన 30 నిమిషాల్లో మీ రిజిస్ట్రేషన్ మొబైల్ నంబరుకు మనకు కేటాయించిన గది వివరాలతో కూడిన ఎస్ఎంఎస్ వస్తుంది. ఇక సీఆర్వో కార్యాలయం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పని చేస్తుంది. అయితే, ఈ గదుల కేటాయింపు మాత్రం తొలుత వచ్చినవారికి మాత్రే ఇస్తారు. సింగిల్ వ్యక్తికి గది ఇవ్వరు. కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండాల్సివుంది. అలాగే, గదుల బుకింగ్ కోసం ఎలాంటి అడ్వాన్స్ సొమ్మును చెల్లించాల్సిన అవసరం కూడా లేదు.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం.. క్రోమా షోరూమ్‌లో ఎగసిపడిన మంటలు



**(లోకల్ గైడ్):**ముంబై: ముంబైలోని బాంద్రాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున బాంద్రా వెస్ట్‌లోని లింక్ స్క్వేర్ షాపింగ్ మాల్ బేస్‌మెంట్‌లో ఉన్న క్రోమా షోరూమ్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి షో రూమ్ మొత్తం వ్యాపించడంతో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. మంటలు క్రమంగా మాల్ మొత్తానికి విస్తరించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 12 ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉదయం 4.11 గంటలకు అగ్నిప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిందని ముంబై ఫైర్ బ్రిగేడ్ వెల్లడించింది. రెండు గంటల్లోనే మంటలు బిల్డింగ్ మొత్తానికి ప్రమాదకర స్థాయికి వ్యాపించాయన్నారు. జీం3గా ఉన్న షాపింగ్ మాల్ భవనంలో మొదటి మూడు అంతస్తుల్లో క్రోమా షోరూమ్ ఉన్నదని చెప్పారు. దీంతో మంటలు వేగంగా బిల్డింగ్ మొత్తానికి వ్యాపించాయని తెలిపారు. 12 మోటార్ పంపుల సాయంతో సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితోపాటు పోలీసులు సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని చెప్పారు.

## పాకిస్తానీయులు భారత్ వీడేందుకు చివరి రోజు..



**న్యూఢిల్లీ,:** కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే భారత్ లో నివసిస్తున్న పాకిస్తానీయుల వీసాలను రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నిర్దేశిత గడువులోపు దాయాది దేశ పౌరులు భారత్ విడిచి వెళ్లాలని తెలిపింది. పాకిస్తాన్ దేశస్థులు భారత్ ను వీడేందుకు ఏప్రిల్ 29 చివరి రోజు.. మెడికల్ వీసాలపై వచ్చిన వారికి కూడా ఇవాళ డెడ్ లైన్.. దేశం విడిచి వెళ్ళిపోవాలని, లేకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాక్ పౌరులు తమ దేశానికి వెళ్లిపోతున్నారు. ఇక, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో తెలంగాణ పోలీసులు సైతం అలర్ట్ అయ్యారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్‌లో నమోదైన పాకిస్తాన్ పౌరుల వివరాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే డీజీపీ జితేందర్ కేంద్ర హెూంశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలను పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ లో ఉన్న పాక్ పౌరులు తమ దేశానికి వెళ్లిపోవాలి.. లేకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. కాగా, ఇప్పటికే నలుగురు పాకిస్తానీలు హైదరాబాద్ వదిలి పెట్టి వెళ్లిపోగా.. వారిలో ఒక పురుషుడు, ఒక మహిళ ఆమె కూతురు, మరో మహిళ ఉన్నారు.

## ఆధిక్యంలో దూసుకెళ్తున్న మార్క్ కార్నీ పార్టీ



**(లోకల్ గైడ్):న్యూఢిల్లీ,:** అమెరికా వాణిజ్య యుద్ధం, కెనడాను అమెరికాలో ఒక రాష్ట్రంగా విలీనం చేస్తామంటూ ట్రంప్ బెదిరింపుల నేపథ్యంలో కెనడియన్లు అప్రమత్తం అయ్యారు. తదుపరి ప్రధానమంత్రి కోసం కెనడియన్లు సోమవారం ఓటేశారు. మంగళవారం ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. మార్క్ కార్నీ నేతృత్వంలోని లిబరల్ పార్టీ ప్రస్తుతం ఆధిక్యంలో దూసుకెళ్తోంది. పలుచోట్ల లిబరల్స్, కన్జర్వేటివ్‌ల మధ్య తీవ్రపోటీ నెలకొంది. నువ్వానేనా? అన్నట్టుగా పోటీపడుతున్నాయి. ప్రస్తుతం లిబరల్ పార్టీ 59 స్థానాల్లో విజయం సాధించింది. మరో 101 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకెళ్తోంది. కెనడా పార్లమెంట్‌లో మొత్తం 343 స్థానాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకకు 172 మంది సభ్యులు అవసరం. కెనడాలో 4 పార్టీలు ఎన్నికల బరిలో నిలిచాయి. లిబరల్ పార్టీ, కన్జర్వేటివ్ పార్టీ, న్యూ డెమోక్రాట్స్), బ్లాక్ క్యూబెకోయిస్ ఉన్నాయి. ప్రస్తుతం లిబరల్ పార్టీ దేశంలో అధికారంలో ఉంది. ఆ పార్టీకి 152 స్థానాలున్నాయి. ప్రతిపక్షంలో కన్జర్వేటివ్ పార్టీ ఉంది. అయితే ప్రస్తుత ఎన్నికల్లో లిబరల్ పార్టీ 189 సీట్లు గెలుచుకుని ఘన విజయం సాధించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. దీంతో మార్క్ కార్నీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. కన్జర్వేటివ్ పార్టీ సైతం గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించే ఛాన్సుంది. జనవరి 6 ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మార్క్ కార్నీ ప్రధాని అయ్యారు. రెండుసార్లు సెంట్రల్ బ్యాంకులకు గవర్నర్‌గా మార్క్ కార్నీ పనిచేశారు. మార్చిలో కెనడా లిబరల్ పార్టీ నేతగా ఎన్నికైన తర్వాత దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. వెంటనే ఆయన సార్వత్రిక ఎన్నికలకు పిలుపునిచ్చారు. కెనడాలో ఈ ఏడాది అక్టోబర్‌లో ఎన్నికలు జరగాల్సి ఉండగా ప్రధాని మార్క్ కార్నీ ముందస్తు ఎన్నికలకు పిలుపునిచ్చారు. ట్రంప్ బెదిరింపుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# పాక్ పాచికల్ని పారనీయొద్దు!



**(లోకల్ గైడ్):**పహల్గామ్‌లో 26 మంది నిండు ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్న అభిప్రాయం రోజురోజుకూ దేశంలో బలపడుతుండగా పాకిస్తాన్ మరింత రెచ్చగొట్టేలా మాట్లాడుతోంది. మొదటి నాలుగు రోజులూ ఉలకని, పలకని ఆ దేశం అటుతర్వాత 'తటస్థ దర్యాప్తు' రాగం అందుకుంది. ఆ మర్నాడే అణు బెదిరింపులకు దిగింది. మరోపక్క భద్రతా మండలిలో చడీచప్పుడూ లేకుండా లాబీయింగ్ సాగించి తన పాచిక పారేలా చూసుకుంది. ఇక్కడే మన లోపం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని 'తీవ్రంగా' ఖండిస్తు న్నట్టు తీర్మానం చెబుతున్నా అందులో దాడికి కారణమైన 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) సంస్థ పేరు ప్రస్తావనే లేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. చైనా ఎప్పటిలాగే పాకిస్తాన్ వాదనతో శ్రుతి కలిపింది. కానీ మన కు చాలా సన్నిహితుడనుకున్న డోనాల్డ్ ట్రంప్ ఏలుబడి అమెరికాలో మొదలైనా పాక్‌తో ఆ దేశం అంటకాగుతున్న వైనం దిగ్భ్రాంతికరం కాదా? ఈమధ్యకాలంలో బలూచిస్తాన్‌లో రైలును దారిమళ్లించి అనేకుల్ని హతమార్చిన ఉదంతంలో భద్రతామండలి అందుకు కారణమైన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పేరు ప్రస్తావించింది. 2019లో పుల్వామాలో జరిగిన ఉగ్రదాడి ఉదంతంలో సైతం జైషే మొహమ్మద్ (జేఈఎం) ప్రమేయాన్ని మండలి తీర్మానం ఎత్తి చూపింది. కానీ ఇప్పుడేమైంది? ఇక్కడికొచ్చేసరికి ఈ నీళ్ల నములుడు దేనికి? అమెరికా రూపొందించిన తీర్మానంలో తొలుత ప్రస్తావనకొచ్చిన టీఆర్ఎఫ్ పేరు ఎందుకు ఎగిరిపోయింది? ఏ సంస్థనూ మాటమాత్రంగానైనా ఖండించటానికి ముందుకురాని తీర్మానం 'అంతర్జాతీయ శాంతికీ, భద్రతకూ విఘాతం కలిగించే ఉగ్ర ఘాతుకాలపై అన్నివిధాలుగా పోరాడతాం' అని బడాయి పోవటం చిత్రం కాదా! ఆ ఘనకార్యం మేమే చేశామని విర్రవీగిన సంస్థ పేరెత్తటానికి మండలికున్న అభ్యంతర మేమిటి? అఫ్గాన్‌లో సోవియెట్ సైన్యాన్ని ఎదుర్కొనటానికి అమెరికా ఆశీస్సులతో ఉగ్రవాద శిబిరాలు నడిపిన పాపిష్టి చరిత్ర తమకుందని ఈమధ్యే పాక్ రక్షణమంత్రి అంగీకరించాడు. తాజా పరిణామాల నేపథ్యంలో అలాంటి లాలూచీ ఇంకా కొన సాగుతున్నదనుకోవాలా? ప్రధాని నరేంద్ర మోదీ మొన్న బిహార్‌లో కావొచ్చు... తాజాగా 'మన్ కీ బాత్'లో కావొచ్చు, పహల్గామ్ ఉదంతంలో బాధితులకు సరైన న్యాయం దక్కేలా చేస్తామని స్పష్టం చేశారు. పాత్ర ధారుల్ని, సూత్రధారుల్ని తీవ్రాతితీవ్రంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. మంచిదే. అయితే ఈ కృషి బహుముఖాలుగా వుండాలి. ఉగ్రవాదుల్ని పట్టి బంధించటానికి ప్రయత్నించటంతో పాటు అంతర్జా తీయంగా పాక్‌ను ఏకాకిని చేయటానికి కృషి చేయాలి. ఉగ్రసంస్థల్ని కిరాయి ముఠాలుగా వాడుకుంటున్న దాని నైజాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టాలి. పాకిస్తాన్ తెరవెనకుండి భద్రతామండలి తీర్మానంలో చేయించిన మార్పులు చిన్నవేమీ కాదు. ఉగ్ర సంస్థ టీఆర్ఎఫ్‌తో పాక్ సర్కారు ఎంతగా చెట్టపట్టాలు వేసుకున్నదో మండలిలో జరిగిన పరిణామాలే తేటతెల్లం చేస్తున్నాయి. తీర్మానంలో టీఆర్ఎఫ్ ప్రస్తావన లేకుండా చేసిన క్షణాల్లోనే ఆ ఉగ్ర సంస్థ తన పాత ప్రకటన 'అధికారికమైనది' కాదంటూ స్వరం మార్చటం గమనించదగ్గది. దాడి జరిగిన వెంటనే తామే అందుకు కారకులమని చెప్పిన ఆ సంస్థ మండలిలో పాక్ వాదనకు అనుగుణంగా ఆ ప్రకటన తమది కాదనటమే కాదు... నింద మోపటం కోసం భారత సైన్యం కావాలని చేసిన పనిగా ఆ ఉదంతాన్ని వక్రీకరించే ప్రయత్నం చేసింది. లష్కరే తోయిబా విషపుత్రిక అయిన టీఆర్ఎఫ్ 2020 నుంచీ జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు పాల్పడుతోంది. ఆ సంస్థను మన దేశం నిషేధించింది కూడా! ఏదో విధంగా మన దేశాన్ని ఇబ్బందులపాలు చేయటం కోసం ఏళ్ల తరబడి స్వయంగా నిర్మించిన ఉగ్రవాద సాలెగూటిలో తానే చిక్కుకుని పాకిస్తాన్ తరచు విలవిలలాడుతోంది. 2015లో పెషా వర్ కంటోన్మెంట్ ప్రాంతంలోని పాఠశాలపై ఉగ్రవాదులు ఒక్కుమ్మడిగా విరుచుకుపడి 140 మంది బాలబాలికల్ని కాల్చిచంపారు. ఆ మరుసటి ఏడాది క్వెట్టాలో పోలీసు శిక్షణ కేంద్రం ఆవరణలోకి ప్రవేశించి 60 మందిని హతమార్చారు. ఒక యూనివర్సిటీపై దాడికి దిగి ప్రొఫెసర్‌తోపాటు 20 మంది విద్యార్థుల ప్రాణాలు తీశారు. ఈ మాదిరి ఉదంతాలు ఎన్నెన్నో. అయినా పాకిస్తాన్ వైఖరిలో ఆవగింజంతైనా మార్పు లేదు. పశ్చాత్తాపం అసలే లేదు. పహల్గామ్ దాడిని ఖండించకుండా పర్యాటకులు ప్రాణాలు కోల్పోవటం విచారకరమంటూ ప్రకటన చేసి చేతులు దులుపుకుంది. పాకిస్తాన్ తీరు మారదని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దబాయింపు చూస్తే తెలుస్తుంది. ఉగ్రదాడిపై ఆయనగారికి 'తటస్థ, పారదర్శక, విశ్వసనీయ' దర్యాప్తు కావాలట! అసలు తన ఎన్నికే సంశయాస్పదమైంది. పాక్ సైన్యం అండదండలతో అందలమెక్కిన చరిత్ర షెహబాజ్‌ది. 2016నాటి పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఇరు దేశాల సంయుక్త దర్యాప్తును నీరు గార్చిందెవరు? పాక్ ప్రతినిధులు మన దేశం వచ్చి దర్యాప్తులో పాల్గొని వెళ్లగా, మన ప్రతినిధి బృందాన్ని మాత్రం పాక్ గడ్డపైకి అనుమతించని వైనం, తాము సేకరించిన సాక్ష్యాలను భారత్‌తో పంచుకోని తీరు షెహబాజ్ మరిచారా? 2008 నాటి ముంబై పేలుళ్ల ఉదంతంలో ఇచ్చిన సాక్ష్యాధారాలకు ఏ గతి పట్టించారో గుర్తులేదా? అణ్వాయుధ దాడికి సిద్ధమంటూ బెదిరింపులకు దిగుతున్న పాక్ దుష్ట పన్నాగాలను ప్రపంచ దేశాలకు తెలియజెప్పాలి. అందుకు దౌత్యపరంగా మరింత కృషి చేయాలి. దాంతోపాటు అన్నివిధాలా సంసిద్ధతలు పెంపొందించుకోవాలి. సామాజిక మీడియాలో కశ్మీరీలపై విద్వేషాన్ని కక్కే అవాంఛనీయ శక్తుల ఆటకట్టించాలి. ఇది కలసికట్టుగా నిలబడాల్సిన కాలమని చాటాలి.

# లోపాలు సరిదిద్దాలి




ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డిఎస్‌సి-2025 నోటిఫికేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు ఏప్రిల్ 20న వెలువడింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్ రాకతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. మొత్తం 16,347 పోస్టులను ప్రభుత్వం భర్తీకి ఉపక్రమించడం స్వాగతించదగినది. కాగా నోటిఫికేషన్‌లో లోపాలు ఉద్యోగార్థులను కలవరపెడుతున్నాయి. పలు సందిగ్ధాలకు, గందరగోళానికి గురి చేస్తున్నాయి. మెగా డిఎస్‌సి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన నాటి నుంచి గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి డిమాండ్ ముందుకొచ్చింది. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను నూటికి నూరు శాతం గిరిజనులకే ఇచ్చేందుకు ఉద్దేశించిన జిఒ నెం.3 ని తాము అధికారంలోకొస్తే పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడేమో ఆ ప్రస్తావన లేకుండా డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసి టీచర్ పోస్టులు భర్తీ చేయ నిశ్చయించడం చూస్తుంటే ఎన్నికల్లో గిరిజన నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని మర్చిపోయినట్లే కనిపిస్తోంది. డిఎస్‌సిలో 1,600 పోస్టుల వరకు ఏజెన్సీలో వస్తాయి. వాటిని ఇతర ప్రాంతాల వారితో నింపితే స్థానిక గిరిజన యువతకు తీరని అన్యాయం వాటిల్లుతుంది. ఇది రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాంత గిరిజనుల హక్కులను కాలరాయడమే. యువత ఆందోళన బాట పట్టారు. మే 2న ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చారు. వారి ఆందోళనలతోనైనా జిఒనెం.3ని పునరుద్ధరించి ఎన్నికల హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. గిరిజనులకు ప్రత్యేక డిఎస్‌సి కోసం ఆర్డినెన్స్ తేవాలి. డిఎస్‌సి అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తున్న మరో అంశం మార్కుల అర్హత. ఎస్‌టి, ఎస్‌సి, బిసి, వికలాంగులకు తప్పనిసరిగా 45 శాతం మార్కులుండాలన్న నిబంధన ఆయా తరగతుల అభ్యర్థులకు నష్టం కలిగిస్తుంది. ఇంటర్‌లో, డిగ్రీలో, పి.జి.లో 40 శాతం మార్కులొచ్చిన వారు డైట్, బిఇడి చేశారు. టెట్‌లో ఉత్తీర్ణత పొంది ఉపాధ్యాయ పోస్టులకు అర్హత సాధించారు. కాగా ఇప్పుడు 45 శాతం మార్కులను అర్హతగా పేర్కొనడం వలన వీరందరూ అన్యాయానికి గురవుతారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగులను ఉద్యోగానికి దూరం చేసే, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే 'మార్కుల' నిబంధనను సడలించాలని ఉద్యోగార్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అభ్యర్థులను బాధిస్తున్న మరో ముఖ్యాంశం వయో పరిమితి. ఏడేళ్లుగా డిఎస్‌సి లేదు. ఉద్యోగం కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న వారి వయసు మీరిపోయింది. ఈ తరుణంలో వయో పరిమితి 47 ఏళ్లు చేయాలన్న డిమాండ్ సహేతుకమైనది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించాలి. అభ్యర్థులు పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని, ఒక జిల్లాకు ఒకే పేపర్ ఉండాలన్న కోర్కెలూ వ్యక్తమవుతున్నాయి. మెగా డిఎస్‌సి కోసం కూటమి ప్రభుత్వం తొలి సంతకం చేసి దాదాపు పది నెలలైంది. నిరుద్యోగుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా నోటిఫికేషన్ వచ్చింది. కసరత్తుకు బోల్డంత సమయం తీసుకుంది. విద్యాహక్కు చట్టం, హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల పోస్టులు భర్తీ కావాలని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి. పాఠశాలల విలీనం, జాతీయ విద్యా విధానం అమలు వలన టీచర్ పోస్టులు తగ్గుతున్నాయన్న ఆవేదన నెలకొంది. కూటమి ప్రభుత్వం మాత్రం 16 వేల చిల్లర పోస్టులనే భర్తీ చేస్తోంది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణతో లింకు పెట్టి కొన్ని నెలలపాటు నోటిఫికేషన్‌ను వాయిదా వేసింది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణపై పాక్షికంగానే నిర్ధారణ చేశారు. ప్రస్తుతానికి రాష్ట్రం యూనిట్‌గా అమలు చేస్తున్నారు. జనగణన పూర్తయ్యాక జిల్లా యూనిట్ అని చెబుతున్నారు. ఎస్‌సి వర్గీకరణ పద్ధతి ప్రకారం జరగలేదంటూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు పడ్డాయి. వాటిపై కోర్టులు ఏం నిర్ణయాలు తీసుకుంటాయో వేచి చూడాలి. అన్నీ అనుకున్నట్లు జరిగితే జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు 1న అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇస్తారు. ఇంతా చేసినా విద్యా సంవత్సరంలో రెండు నెలలు గడిచిపోతాయి. ఏమైనా అవాంతరాలొస్తే ఇంకెంత ఆలస్యమవుతుందో! నోటిఫికేషన్‌లో లోపాలను సరిదిద్ది రీనోటిఫికేషన్ ఇచ్చి తమకు న్యాయం చేయాలన్న అభ్యర్థుల డిమాండ్‌ను అంగీకరించడం ప్రభుత్వ ధర్మం!

# తీర్పులు అనుకూలంగా లేకపోతే సుప్రీంనే బెదిరిస్తారా?



**(లోకల్ గైడ్):**ఇటీవల వక్ఫ్ సవరణ చట్టం 2025 విచారణ సందర్భంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల పట్ల కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీం ధర్మాసనం వక్ఫ్ భూముల విషయంలో ఎవరి తరపున నిలుస్తోంది అన్న సందేహాన్ని బలంగా ప్రచారంలో పెడుతున్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై స్పందించే ముందు, న్యాయ వ్యవస్థ పాత్రను సరైన దృక్పథంతో విశ్లేషించడం అవసరం. వక్ఫ్ చట్టంపై కోర్టు చేసిన వ్యాఖ్యలు విచారణలో భాగంగా వచ్చిన ప్రశ్నలే కానీ, మత పక్షానికో, రాజకీయ పక్షానికో అనుకూలంగా ప్రతికూలంగా చేయబడినవి కావు. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగం. తుది తీర్పు ఇంకా రావలసి ఉంది.

### ఘటన స్థాయిని బట్టే స్పందన..

ఇటీవలే తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆక్షేపణలు ఇదే విషయాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులపై గవర్నర్




ఆలస్యంగా స్పందించడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది సూత్రాలకు కట్టుబడి న్యాయం చెప్పే కోర్టు ధోరణికి ఉదాహరణ. ఇక 'మణిపూర్ విషయంలో కోర్టు తీవ్రంగా స్పందించింది, కానీ పశ్చిమ బెంగాల్‌లో అటువంటి స్పందన ఎందుకు లేదు' అనే విమర్శలు చేస్తున్నారు. ఇక ఆయా రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలకు పరస్పరం పోలికే లేదు. మణిపూర్లో జరిగిన ఘోరం, మహిళలపై సామూహిక లైంగికదాడి, నగ్నంగా నడిరోడ్డుపై వదిలేయడం, సామాజిక అస్థిరత మధ్య సుదీర్ఘ కాలంగా కొనసాగిన అశాంతి - ఇవన్నీ మానవ హక్కుల ఉల్లంఘనకు అత్యంత దారుణ ఉదాహరణలు.. సుప్రీంకోర్టు స్పందన కూడా ఆ ఘాతుక స్థాయికి తగినట్టుగానే తీవ్రంగా వ్యక్తమైంది.

### విశ్లేషణ అవసరం!

పశ్చిమ బెంగాల్‌లో చోటుచేసుకున్న ఎన్నికల హింస, పోలీసు వ్యవస్థ వైఫల్యం వంటి అంశాలు కోర్టు విచారిస్తోంది. కానీ రెండింటికీ ఒకే స్థాయిలో, ఒకే తీరు స్పందించాలన్న తర్కం అర్థరహితం. న్యాయవ్యవస్థ ప్రతి అంశాన్ని దాని దృఢత, స్థితిగతుల మేరకే పరిశీలిస్తుంది. ఎప్పుడూ ఒకే తీరుగా, ఒకే స్థాయిలో స్పందించదు. మణిపూర్ విషయంలో సుప్రీంకోర్టు స్పందించకపోతే, బాధిత మహిళలకు న్యాయం ఎక్కడి నుంచి లభిస్తుంది ఇది ఆలోచించాల్సిన విషయం కాదా! వక్ఫ్ సవరణ చట్టం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చేసి వ్యాఖ్యలను మతపరమైన కోణంలో చూస్తున్నారు. కానీ, అది భూయాజమాన్యం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ బాధ్యత వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలకు సంబంధించిన చర్చ. ఈ నేపథ్యంలో కోర్టు ప్రశ్నలు చాలా సహజమైనవి. అవి మత వ్యతిరేకమైనవి కాదు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో సమీక్షకు తావిస్తే తప్పు కాదు. కోర్టు తీర్పులను, వ్యాఖ్యలను నిందించే ముందు, వాటిలోని గంభీరతను, అవసరాన్ని గుర్తించాలి. విమర్శలకంటే విశ్లేషణ అవసరం అదే ప్రజాస్వామ్యాన్ని బలపరిచే మార్గం. న్యాయవ్యవస్థ ప్రశ్నకు అతీతం ఏంకాదు. విమర్శ ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అవసరమే! అయితే అది వివేచనతో, విజ్ఞతతో ఉండాలి. లేకపోతే న్యాయం అన్న భావనే అపహాస్యం పాలయ్యే ప్రమాదం ఉంది.

# స్పోర్ట్స్ న్యూస్

## ఇంగ్లండ్ కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్..



ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్ నాట్ స్కైవర్-బ్రంట్ ఎంపికైంది. ఈ విషయాన్ని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మంగళవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. హీథర్ నైట్ స్థానాన్ని స్కైవర్ బ్రంట్ భర్తీ చేయనుంది. కాగా ఈ ఏడాది మార్చిలో ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్సీ హీథర్ నైట్ రాజీనామా చేసింది. మహిళల యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలవ్వడంతో నైట్ ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా ప్రధాన కోచ్ జాన్ లూయిస్‌పై ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు వేటు వేసింది. అతడి స్థానంలో మాజీ కెప్టెన్ చార్లెట్ ఎడ్వర్డ్స్‌ను ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నియమించింది. ఇక ఇంగ్లండ్ కెప్టెన్‌గా ఎంపిక అయిన తర్వాత స్కైవర్-బ్రంట్ స్పందించింది. ఇంగ్లండ్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టడం నాకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. నేను ఎంతో అభిమానించే చార్లెట్ ఎడ్వర్డ్స్ సూచన మేరకు నా ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించనున్నాను. 2013లో అరంగేట్రం నుంచి ఇంగ్లండ్ క్రికెట్‌కు నా వంతు సహకారం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. జట్టును విజయపథంలో నడిపించడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని బ్రంట్ ఓ ప్రకటనలో పేర్కొంది. స్కైవర్-బ్రంట్‌కు కెప్టెన్‌గా అనుభవం ఉంది. హీథర్ నైట్ గైర్హాజరీలో 11 టీ20ల్లో ఇంగ్లండ్ జట్టుకు సారథ్యం వహించింది.

## ఉత్కంఠపోరు.. దక్షిణాఫ్రికాపై భారత్ విజయం



శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్-2025లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ ట్రై సిరీస్‌లో భాగంగా మంగళవారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 15 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. 277 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా అమ్మాయిలు.. 49. 2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌటైంది. ఓ దశలో సునాయాసంగా గెలిచే కన్పించిన సౌతాఫ్రికాను భారత స్పిన్నర్ స్నేహ్ రాణా దెబ్బతీసింది. 48వ ఓవర్‌లో మూడు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్ స్వరూపాన్నే రాణా మార్చేసింది. రాణా ఓవరాల్‌గా తన 10 ఓవర్ల కోటాలో 43 పరుగులిచ్చి 5 వికెట్లు సాధించింది. దక్షిణాఫ్రికా 11 పరుగుల వ్యవధిలో ఐదు వికెట్లు కోల్పోయింది. దీంతో ఆమెకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో టాజ్మిన్ బ్రిట్స్( 107 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 109) విరోచిత శతకంతో చెలరేగింది. ఆమెతో లారా వోల్వార్ట్(43), అన్నేరీ డెర్క్సెన్(30) రాణించినప్పటికి.. వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో ప్రోటీస్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

### ప్రతీక సూపర్ ఇన్నింగ్స్..

ఇక ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో ఓపెనర్ ప్రతీక రావల్(78) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆమెతో కెప్టెన్ హర్మాన్ ప్రీత్ కౌర్(41), జెమీమా రోడ్రిగ్స్(41), మంధాన(36) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మ్లాబా రెండు వికెట్లు పడగొట్టగా..ఖాకా, క్లాస్ తలా వికెట్ సాధించారు.

## పదేళ్ల వయసులోనే 90 మీటర్ల భారీ సిక్సర్లు కొట్టాడు: వైభవ్ కోచ్ ఓఝా



14 ఏళ్ల వయసులో ప్రపంచ స్థాయి బౌలర్లను గడగడలాడిస్తూ కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన వైభవ్ సూర్యవంశీవైపు ప్రస్తుతం ప్రపంచం మొత్తం చూస్తుంది. ఈ కుర్రాడు ఎవరు..? అతని బ్యాక్ గ్రౌండ్ ఏంటి అని తెలుసుకునే పనిలో పడ్డారు క్రికెట్ అభిమానులు. ఈ క్రమంలో వైభవ్‌కు సంబంధించిన చాలా ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇండియా టుడే ఇచ్చిన ఇంటర్వ్యూలో వైభవ్ చిన్ననాటి కోచ్ మనీశ్ ఓఝా చాలా విషయాలు చెప్పాడు. బ్రియాన్ లారాకు వీరాభిమాని అయిన వైభవ్‌లో నమ్మశక్యంకాని సిక్స్ హిట్టింగ్ ప్రతిభ ఉందని వెల్లడించాడు. వైభవ్ టాలెంట్ ముందు ఈ సెంచరీ చిన్నది అన్ని అన్నాడు. వైభవ్ పదేళ్ల వయసులోనే 90 మీటర్ల భారీ సిక్సర్లు కొట్టేవాడని.. రోజూ నెట్స్‌లో 350%-%400 బంతులు ఎదుర్కొనేవాడని తెలిపాడు. వైభవ్ గురించి అతడి ఓఝా మాటల్లో.. వైభవ్‌కు శిక్షణ ఇస్తున్న సమయంలో ఒక్కసారి కూడా తిట్టాల్సిన అవసరం రాలేదు. వైభవ్‌కు ఏ షాట్ నేర్పించినా, ఏ టెక్నిక్‌ను వివరించినా దాన్ని పునరావృతం చేయాల్సిన అవసరం లేదు. అతను వెంటనే గ్రహిస్తాడు. వైభవ్‌ను పదిన్నరేళ్ల వయసులో తొలిసారి చూశాను. ఆ వయసులోనే అతను ప్రపంచ స్థాయి బ్యాటర్ల సామర్థ్యం కలిగి ఉన్నాడు. 2022లో ఓఝా కోచింగ్ సెంటర్‌లో నిర్వహించిన ఓ మ్యాచ్‌లో వైభవ్ 118 పరుగులు చేశాడు. ఆ మ్యాచ్‌లో అతను కొట్టిన సిక్సర్లు ఇప్పుడు ప్రజలు చూస్తున్న సిక్సర్ల మాదిరిగానే ఉన్నాయి. ప్రతి సిక్సర్ 90 మీటర్లపైనే ఉం?డింది. ఆ సమయంలోనే వైభవ్ శక్తి, ఖచ్చితత్వం అసాధారణంగా ఉండేది. ఆ రోజే వైభవ్ అద్భుతాలు చేయగలడని నమ్మాను. 14 ఏళ్ల పిల్లాడిలో ఇంత శక్తి ఎలా వస్తుందనే దానిపై స్పందిస్తూ.. వైభవ్‌లో ఈ అబ్బురపరిచే శక్తి ప్రమాదవశాత్తు వచ్చింది కాదు. అతను భారీ సిక్సర్లు కొట్టే ప్రయత్నం చేయబట్టి నాలుగేళ్లవుతుంది. వైభవ్‌లో ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువ. అదే కాన్ఫిడెన్స్‌తో అతను భారీ షాట్లు ఆడుతాడు. వైభవ్‌కు ఈ స్థాయి సిక్స్ హిట్టింగ్ సామర్థ్యం రావడానికి అతని కఠోర ప్రాక్టీస్ కూడా ఓ కారణం. వైభవ్ టైమింగ్, టెక్నిక్ కూడా అద్భుతంగా ఉంటుంది. అతడికి ప్రాక్టీస్‌లో రోబోలతో త్రోలు వేయించేవాడిని. వైభవ్ ఎక్కువగా ఫుల్ టాస్ బంతులకు షాట్లు ప్రాక్టీస్ చేసేవాడు. రికార్డు సెంచరీకి ముందు రోజు కూడా వైభవ్‌తో మాట్లాడినట్లు ఓఝా తెలిపాడు. కాగా, ఐపీఎల్ 2025లో భాగంగా నిన్న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, పొట్టి క్రికెట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా, ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన భారత ఆటగాడిగా రికార్డులు నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లపై 11 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఇందులో మూడు సిక్సర్లు 85 మీటర్లకు పైబడినవి కాగా.. రెండు 90 మీటర్లు దాటి ప్రయాణించాయి. కొన్ని సిక్సర్లు స్టేడియంలోని స్టాండ్స్ పైకప్పుపై కూడా పడ్డాయి.

## ముక్కోణపు వన్డే సిరీస్.. టీమిండియా భారీ స్కోర్



శ్రీలంకతో జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్-2025లో భారత్ ఇవాళ (ఏప్రిల్ 29) సౌతాఫ్రికాతో తలపడుతుంది (కొలొంబో వేదికగా). ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ప్రతిక రావల్ (78) అర్ధ సెంచరీతో.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (41), జెమీమా రోడ్రిగెజ్ (41), స్మృతి మంధన (36), హర్లీన్ డియోల్ (29), రిచా ఘోష్ (24) ఓ మోస్తరు స్కోర్లతో రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. భారత ఇన్నింగ్స్‌లో దీప్తి శర్మ (9) ఒక్కరే సింగిల్ డిజిట్ స్కోర్‌కు ఔట్ కాగా.. కశ్వీ గౌతమ్ 5 పరుగులతో అజేయంగా నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, ఖాకాచ, క్లాస్, డి క్లెర్క్, డెర్క్‌సెన్ తలో వికెట్ పడగొట్టారు. కాగా, ఈ ట్రై నేషన్ సిరీస్‌లో భారత్, సౌతాఫ్రికాతో పాటు శ్రీలంకు కూడా పాల్గొంటుంది. ఈ టోర్నీ ఏప్రిల్ 27న ప్రారంభం కాగా.. తొలి మ్యాచ్‌లో భారత్, శ్రీలంక తలపడ్డాయి. వర్షం కారణంగా 39 ఓవర్లకు కుదించిన ఆ మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంకను భారత బౌలర్లు 147 పరుగులకే ఆలౌట్ (38.1 ఓవర్లలో) చేశారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 3, నల్లపురెడ్డి చరణి, దీప్తి శర్మ తలో 2, అరుంధతి రెడ్డి ఓ వికెట్ పడగొట్టారు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో హాసిని పెరీరా (30) టాప్ స్కోరర్‌గా నిలిచింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన భారత్.. 29.4 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. ఆ మ్యాచ్‌లో కూడా ప్రతిక రావల్ (50 నాటౌట్) అర్ధ సెంచరీతో రాణించింది. స్మృతి మంధన 43, హర్లీన్ డియోల్ 48 (నాటౌట్) పరుగులతో సత్తా చాటారు. ఈ టోర్నీలో భారత్ సౌతాఫ్రికా, శ్రీలంకతో మరో మ్యాచ్ ఆడుతుంది. అన్ని మ్యాచ్‌ల తర్వాత మొదటి రెండు స్థానాల్లో నిలిచే జట్లు మే 11న జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకుంటాయి.

## ఇది నా కల.. నాకు భయం లేదు: వైభవ్ సూర్యవంశీ




ఐపీఎల్ 2025లో నిన్న (ఏప్రిల్ 28) గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర శతకంతో (35 బంతుల్లో) విరుచుకుపడ్డాడు. ఈ సెంచరీతో (38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 101 పరుగులు) వైభవ్ చాలా రికార్డులు కొల్లగొట్టాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ విధ్వంసకాండ దెబ్బకు రాయల్స్ 15.5 ఓవర్లలోనే గుజరాత్ నిర్దేశించిన 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి అద్భుత విజయం సాధించింది.

### వైభవ్ సాధించిన రికార్డులు..

ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన భారత ఆటగాడు (35 బంతుల్లో)

ఐపీఎల్‌లో సెకెండ్ ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాడు (క్రిస్ గేల్ (30 బంతుల్లో) తర్వాత)



ఐపీఎల్‌లో సెంచరీ, హాఫ్ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడు (14 ఏళ్ల 32 రోజులు)

ఐపీఎల్‌లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు (11) కొట్టిన ఆటగాడు (మురళీ విజయ్‌తో కలిసి)

టీ20 క్రికెట్ చరిత్రలో సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడు (14 ఏళ్ల 32 రోజులు)

ఐపీఎల్‌లో హాఫ్ సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడు (14 ఏళ్ల 32 రోజులు)

ఐపీఎల్ 2025లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ (17 బంతుల్లో)

ఐపీఎల్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్న అతి పిన్న వయస్కుడు

మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. శుభ్‌మన్ గిల్ (50 బంతుల్లో 84బీ 5 ఫోర్లు, 4 సిక్సర్లు), జోస్ బట్లర్ (26 బంతుల్లో? 50 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 4 సిక్సర్లు), సాయి సుదర్శన్ (30 బంతుల్లో 39బీ 4 ఫోర్లు, సిక్స్) సత్తా చాటడంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాయల్స్.. వైభవ్ రికార్డు సెంచరీతో (38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 101 పరుగులు) చెలరేగడంతో మరో 25 మిగిలుండగానే విజయతీరాలకు చేరింది. రాయల్స్ గెలుపులో వైభవ్‌తో పాటు మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (40 బంతుల్లో 70 నాటౌట్‌బీ 9 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా కీలకపాత్ర పోషించాడు. ఆఖర్లో రియాన్ పరాగ్ (15 బంతుల్లో 32 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను లాంఛనంగా ముగించాడు. మ్యాచ్ అనంతరం వైభవ్ మాట్లాడుతూ ఇలా అన్నాడు. ఇది చాలా మంచి అనుభూతి. ఐపీఎల్‌లో సెంచరీ సాధించాలనేది నా కల. దీన్ని నా మూడో మ్యాచ్‌లోనే సాకారం చేసుకున్నాను. సీజన్ ప్రారంభానికి ముందు చేసిన కఠోర సాధనకు ఈ మ్యాచ్‌లో ఫలితం పొందాను. నేను బంతిని బాగా గమనించి ఆడతాను. నాకు భయం లేదు. నేను పెద్దగా ఆలోచించను. కేవలం ఆడటంపైనే దృష్టి పెడతాను. జైస్వాల్‌తో కలిసి బ్యాటింగ్ చేయడం చాలా బాగుంది. అతను నాకు ప్రతి విషయంలో గైడ్ చేస్తాడు. ఏమి చేయాలో, ఎలా ఆడాలో చెబుతాడు.

నాలో సానుకూల విషయాలను నింపుతాడు. కాగా, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం వైభవ్‌ను ఎంతో నిశితంగా పరిశీలించి, ఈ సీజన్ మెగా వేలంలో రూ. 1.1 కోట్లకు కొనుక్కుంది. హించినట్లుగానే వైభవ్ తొలి మ్యాచ్‌లోనే (లక్నోతో) విధ్వంకర ఇన్నింగ్స్ (20 బంతుల్లో 34బీ 2 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆడి ఆకట్టుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ తొలి బంతికే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆతర్వాతి మ్యాచ్‌లో (ఆర్సీబీ) కాస్త నిరాశపరిచినా (12 బంతుల్లో 16బీ 2 సిక్సర్లు).. కెరీర్‌లో మూడో మ్యాచ్‌లోనే విధ్వంసకర శతకంతో విరుచుకుపడ్డాడు.

## ఇంకెంత దిగజారుతారు.. కార్గిల్‌లో ఓడించినా బుద్ధి రాలేదా.. అఫ్రిది వ్యాఖ్యలకు ధవన్ కౌంటర్

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిది అఫ్రిది చేసిన అనుచిత వ్యాఖ్యలకు టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధవన్ గట్టి కౌంటరిచ్చాడు. అఫ్రిదిని ట్యాగ్ చేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఇలా రాసుకొచ్చాడు. కార్గిల్‌లో ఓడించినా ఇంకా బుద్ధి రాలేదా..? ఇప్పటికే చాలా దిగజారారు. ఇంకెంత దిగజారుతారు. ఇలాంటి అర్ధరహిత వ్యాఖ్యలు చేసే బదులు మీ దేశ అభివృద్ధిపై దృష్టి పెట్టండి. మాకు ఇండియన్ ఆర్మీ పట్ల చాలా గర్వంగా ఉంది. భారత్ మాతా కి జై. జై హింద్ అంటూ ట్వీట్ చేశాడు. అఫ్రిదికి చురకలంటిస్తూ ధవన్ చేసిన ఈ ట్వీట్ సోషల్‌మీడియాలో వైరలవుతుంది. పాకీలకు ఈసారి మాటలతో బుద్ధి చెప్పినా ఉపయోగం లేదు. వారి అంతు చూడాల్సిందే అంటూ చాలా మంది భారతీయులు ధవన్ ట్వీట్‌కు రీట్వీట్ చేస్తున్నారు. ఇంకొంతమంది అఫ్రిది వ్యాఖ్యలపై ధవన్ స్పందించిన వైనాన్ని మెచ్చుకుంటున్నారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత అఫ్రిది ఓ టెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత ఆర్మీని కించపరిచే వ్యాఖ్యలు చేశాడు. భారత సైన్యం వైఫల్యం కారణంగానే పహల్గామ్ ఉగ్రదాడి జరిగిందని అన్నాడు. కశ్మీర్‌లో 8 లక్షల మందితో కూడిన పటిష్టమైన సైన్యం ఉన్నప్పుడు ఈ దాడి ఎలా జరిగిందని ?ప్రశ్నించాడు. దీని అర్థం మీరంతా పనికిరాని వాళ్లనేగా అంటూ భారత సైన్యంపై అవాక్కులు చవాక్కులు పేలాడు. తమ సైన్యం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత్ పాకిస్తాన్‌పై నిందలు వేస్తోందని ఆరోపించాడు. భారత్‌లో చిన్న టపాసు పేలినా పాక్‌ను నిందించడం పరిపాటిగా మారిందని విమర్శించాడు. దమ్ముంటే ఈ దాడిలో పాక్ ప్రమేయాన్నిఆధారాల సహా నిరూపించాలని సవాల్ విసిరాడు. అఫ్రిది చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట దుమారం రేపాయి. అఫ్రిదిపై చాలామంది భారతీయులు సోషల్‌మీడియా వేదికగా విరుచుకుపడ్డారు.

భారత సైన్యంపై నోరు పారేసుకున్న ఆఫ్రిదిపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తనదైన స్టయిల్‌లో కౌంటరిచ్చాడు. అఫ్రిది ఓ జోకర్, పనికిరాని వాడంటూ విమర్శించారు.

పనికిరాని వాళ్ల వ్యాఖ్యలపై స్పందించడం అనవసరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో గల ప్రశాంత బైసరన్ లోయలో పాక్ ఉగ్రమూకలు కాల్పులకు తెగబడి 26 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారు. ఈ ఉ?గ్రదాడిని యావత్ ప్రపంచం ఖండించింది.

ఈ దాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు తగు రీతిలో బుద్ధి చెబుతుంది. సింధు జలాల ఒప్పందం సహా చాలా విషయాల్లో పాక్‌ను కోలుకోలేని దెబ్బలు కొట్టింది.

ఆ దేశ ట్విటర్, సినిమాలపై నిషేధం విధించింది. తాజాగా పాక్‌కు చెందిన 16 యూట్యూబ్ చానెళ్లను, ఆ దేశ జర్నలిస్ట్‌లను కూడా బ్యాన్ చేసింది.





లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

బుధవారం - 30 - ఏప్రిల్ - 2025

# సినిమా చిత్రం

## బాహుబలి.. అప్పుడే పదేళ్లయిందా?




ఇక ఈ దశాబ్ధ కాలంలో బాహుబలి సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా గొప్ప చర్చ సాగింది. ఇది భారతీయ సినిమా దశ, దిశను మార్చేసిన మాస్టర్ పీస్‌గా ప్రపంచ సినీచరిత్రలో నిలిచింది. భారతీయ సినిమా చరిత్రలో ఎన్నో క్లాసిక్ సినిమాలు తెరకెక్కాయి. వాటిలో టాలీవుడ్ నుంచి పాతాళ భైరవి, మాయా బజార్, బాహుబలి అని చెప్పుకోదగ్గ సినిమాలు ఉన్నాయి. ఎంపిక చేయదగిన చాలా క్లాసిక్స్ తెలుగు చిత్రసీమలో తెరకెక్కినా కానీ, ఈ డికేడ్ లో బాహుబలి విస్మరించలేనిది. క్లాసిక్ డేలో పాతాళ భైరవి, మాయా బజార్ చిత్రాలు ప్రపంచస్థాయిలో పేరెన్నిక గన్న చిత్రాలుగా గుర్తింపును తెచ్చుకున్నారు. ఇక ఈ దశాబ్ధ కాలంలో బాహుబలి సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా గొప్ప చర్చ సాగింది. ఇది భారతీయ సినిమా దశ, దిశను మార్చేసిన మాస్టర్ పీస్‌గా ప్రపంచ సినీచరిత్రలో నిలిచింది. దేశీ సినిమా పాన్ ఇండియన్ మార్కెట్లో సత్తా చాటడానికి అవసరమైన బలమైన పునాదిని వేసింది బాహుబలి. వంద కోట్లు అనే మాటను మరిపించి 500 కోట్లు 600 కోట్లు అంటూ రికార్డుల్ని వేటాడిన సినిమాగా బాహుబలి ఒక చరిత్రగా మారింది. దర్శకధీరుడు

ఎస్ఎస్ రాజమౌళి- ఆర్కా మీడియాల అసాధారణమైన ముందు చూపు, దార్శనిక ప్రచార శైలి, స్టార్ కాస్టింగ్ పెర్ఫామెన్సెస్, భారీ యాక్షన్ పార్ట్, వీఎఫ్ఎక్స్ సహా ప్రతిదీ బాహుబలిని ప్రపంచ వేదికపై కమర్షియల్ సక్సెస్ గా నిలబెట్టాయి. ఈ సినిమాలో నటించిన ప్రభాస్, రానా, సత్యరాజ్, అనుష్క, రమ్యకృష్ణ, తమన్నా వంటి నటీనటులకు ప్రపంచవ్యాప్త గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా బాహుబలి అనే అంకానికి భీజం పడి ఈ ఏడాది జూన్ నాటికి పదేళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భంగా ఈ మాస్టర్ పీస్ ని తిరిగి థియేటర్లలో రీరిలీజ్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. పెద్ద స్క్రీన్లలో బాహుబలి ఫ్యాన్స్ మరోసారి సినిమాని వీక్షించి ఆస్వాధించేందుకు ఆస్కారం ఏర్పడింది. బాహుబలి నిర్మాత శోభు యార్లగడ్డ ఈ ప్రకటనను సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. 2025 అక్టోబర్‌లో భారతదేశం సహా అంతర్జాతీయంగా ఈ చిత్రాన్ని తిరిగి విడుదల చేస్తామని శోభు తన ప్రకటనలో వెల్లడించారు. ఇది అభిమానులకు వేడుక అవుతుందని అన్నారు. అప్పుడే 10 సంవత్సరాలు అయిందా? అంటూ అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. నేను నిజానికి నెట్‌ఫ్లిక్స్‌లో బాహుబలి 2ని తిరిగి చూస్తున్నాను. థియేటర్‌లో బాహుబలిని చూసినప్పుడు నాకు కలిగిన ఉరుములాంటి అనుభవాన్ని గుర్తుచేసుకున్నాను.. రీరిలీజ్ కి శుభాకాంక్షలు అంటూ మరో అభిమాని స్పందించాడు. రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి చిత్రాన్ని ఆర్కా మీడియా వర్క్స్ పతాకంపై శోభు యార్లగడ్డ- ప్రసాద్ దేవినేని నిర్మించారు. 10 జూలై 2015న థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేయగా, రానా దగ్గుబాటి ప్రతినాయక పాత్రలో నటించారు. అనుష్క శెట్టి, తమన్నా, సత్యా రమ్యకృష్ణ పాత్రలకు గొప్ప పేరొచ్చింది. సీక్వెల్ కథతో %-%బాహుబలి 2: ది కన్‌క్లూజన్%-% 2017లో విడుదలై 1000 కోట్లు పైగా వసూలు చేయడం ఒక సెన్సేషన్.

## హిట్ 3ని హిట్ చేయాల్సిన బాధ్యత వాళ్లదే..!




శైలేష్ కొలను హిట్ యూనివర్స్ లో భాగంగా మరో 3 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా హిట్ 3. నాని నిర్మాతగా, హీరోగా రెండు బాధ్యతలను ఒకే సినిమాకు చేసిన ప్రాజెక్ట్ ఇది. అందుకే రిలీజ్ ప్రమోషన్స్ ని కూడా డబుల్ ఎనర్జీతో చేస్తున్నాడు. అఫ్కోర్స్ నాని నిర్మాత కాకపోయినా కూడా తన ప్రతి సినిమాకు ఇదే రేంజ్ ప్రమోషన్స్ చేస్తాడని తెలిసిందే. నాని హిట్ 3 సినిమా మే 1న వస్తుంది. చిత్ర యూనిట్ ఈ సినిమా కేవలం పెద్ద వాళ్లకి మాత్రమే అని చెబుతున్నారు. హిట్ 3 సినిమా ఒక క్రైమ్ థ్రిల్లర్ సినిమా.. ఇలాంటి జోనర్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్ చాలా తక్కువమంది ఉంటారు. ముందు ఫ్యామిలీ ఆడియన్స్ ఈ టైప్ సినిమాలు చూడటానికి ఇష్టపడరు. యూత్ ఆడియన్స్ కూడా కొంతమంది మితిమీరిన వైలెన్స్ ని చూడటానికి ఇష్టపడరు. కానీ హిట్ 3 విషయంలో నాని చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. హిట్ 3 ని హిట్ చేయాల్సిన బాధ్యత ఎవరిది అంటే ఎవరైతే క్రైం థ్రిల్లర్ సినిమాలు చూసి ఎంకరేజ్ చేస్తారో వాళ్లది. అంతేకాదు అన్యాయం పట్ల అర్జున్ సర్కార్ లా చేయాలని అనుకునే వారంతా చూడాలి. ఇదే మోటోతోనే నాని అండ్ టీం హిట్ 3 చేశారు. ఐతే సినిమాలో బ్లడ్ బాత్ సీన్స్ ఏదో కావాలని చేసినట్టు కాకుండా అందుకు తగిన మంచి ఎమోషన్ ఉంటుందని నాని బల్ల గుద్ది మరీ చెబుతున్నాడు. ఒక సినిమాను ప్రేక్షకుల ముందుకు తెచ్చేముందు తను ఒక ఆడియన్ లా చూసి ఎంజాయ్ చేస్తాడు, జడ్జ్ చేస్తాడు కాబట్టే నాని సక్సెస్ రేటు అలా ఉంది. హిట్ 3 విషయంలో కూడా నాని కాన్ ఫిడెన్స్ అదే అనిపిస్తుంది. ఎవరైతే థ్రిల్లర్ సినిమాలు చూస్తారో వాళ్లకి కచ్చితంగా ఈ సినిమా నచ్చుతుందని అంటున్నాడు. అంతేకాదు నాని ఈ సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని ఊరిస్తున్నాడు. ఆల్రెడీ కార్తీ క్యామియో ఉందని లీక్ అవ్వగా అది ఎలా ఉంటుందో అనే ఎగ్జైట్ మెంట్ ఉంది. సో మే 1న నాని హిట్ 3 ఈ ఫ్రాంచైజీ ఫలితాలను రిపీట్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. నాని సెంటిమెంట్ ప్రకారం రాజమౌళి వచ్చి సినిమాను ఎంకరేజ్ చేశాడు కాబట్టి హిట్ 3 కూడా బాగానే వర్క్ అవుట్ అయ్యేలా ఉంది.

## కూలీ పోటీలో ఉన్నాడా..?

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా కూలీ. ఖైదీ, విక్రం, లియో సినిమాలతో లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ యూనివర్స్ లోకి సూపర్ స్టార్ రజినీని కూడా తెస్తున్నాడు లోకేష్. రజిని కూలీ సినిమా ముగింపు దశలో ఉందని తెలుస్తుంది. ఐతే ఈ సినిమా రిలీజ్ విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. అసలైతే రజినీకాంత్ కూలీ సినిమాను ఆగష్టు 14న రిలీజ్ ఫిక్స్ చేశారు. అసలైతే సమ్మర్ రిలీజ్ అనుకున్న ఈ సినిమా కాస్త ఆగష్టుకి వెళ్లింది. ఐతే అనుకున్నట్టుగా ఆగష్టు 14కి సినిమా వస్తుందా లేదా అన్న డౌట్ మొదలైంది. ఎందుకంటే ఆగష్టు 14న హృతిక్ రోషన్, ఎన్ టీ ఆర్ కలిసి నటిస్తున్న వార్ 2 రిలీజ్ అవుతుంది. ఆ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో భారీగా రిలీజ్ చేస్తున్నారు. కూలీ సినిమాకు పోటీగా ఈసారి ఎన్ టీ ఆర్, హృతిక్ రోషన్ వార్ 2 వస్తుంది. ఈ రెండు సినిమాల మధ్య ఇంట్రెస్టింగ్ ఫైట్ జరగనుంది. ఐతే రజినీ కూలీ రిలీజ్ విషయంపై ఎలాంటి అప్డేట్స్ ఇవ్వట్లేదు. లోకేష్ ఇదివరకు సినిమాల కన్నా కూలీ మీద స్పెషల్ ఫోకస్ చేస్తున్నాడు. రజినీ కూలీ సినిమాలో మన టాలీవుడ్ కింగ్ నాగార్జున తో పాటు కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కూడా నటిస్తున్నారు. ఈ ఇద్దరి పాత్రలు కూడా సినిమాలో సర్ ప్రైజింగ్ గా ఉంటాయని తెలుస్తుంది. ఒకవేళ ఆగష్టు 14న వార్ 2 కి పోటీగా వచ్చినా అక్కడ రజినీకాంత్ కి తోడుగా నాగార్జున, ఉపేంద్రలు కూడా ఉన్నారు కాబట్టి టఫ్ ఫైట్ ఉంటుందని చెప్పొచ్చు. రజినీకాంత్ కూలీ సూపర్ స్టార్ ఫ్యాన్స్ కి స్పెషల్ ట్రీట్ ఇచ్చేలా ఉంటుందని చిత్ర యూనిట్ అంటున్నారు. జైలర్ తో సూపర్ కంబ్యాక్ ఇచ్చిన రజినీకాంత్ కూలీ తో నెక్స్ట్ లెవెల్ సక్సెస్ అందుకుంటాడని అంటున్నారు. ఐతే ఫ్యాన్స్ మాత్రం సినిమా నుంచి అప్డేట్స్ రావట్లేదన్న విషయంలో అప్సెట్ గా ఉన్నారు. మరి లోకేష్ కూలీ అప్డేట్స్ పై కాస్త దృష్టి పెడితే బాగుంటుందని చెప్పొచ్చు. కూలీ, వార్ 2 పోటీ పడ్డా రెండు వేరు వేరు జోనర్ సినిమాలు కాబట్టి ఇబ్బంది ఉండదు. అంతేకాదు సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ గా ఈ ఫైట్ ని చెప్పుకోవచ్చు.




## ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో



తెలుగు అమ్మాయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ్ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది. 19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



జర్రా జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ సింపుల్ అండ్ గ్లామర్ ఔట్ ఫిట్‌ను ధరించింది. చూపు తిప్పుకోనివ్వకుండా హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అందమైన ఈ ఖిలాడీ బ్యూటీని ఈ ఫోటోల్లో చూస్తూ ఉంటే గుండె జారి గల్లంతవుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో చేస్తున్నా కూడా టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. డీ గ్లామర్ పాత్రలతో పాటు, గ్లామర్ పాత్రలకు రెడీ అంటూ అన్ని రకాలుగా నటించేందుకు సిద్ధ పడే ఈ అమ్మడు ముందు ముందు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమిళ తండ్రి, తెలుగు తల్లికి 1998లో ఆగస్టు 21న డింపుల్ హయతి జన్మించింది. పుట్టడం ఏపీలో అయినా పెరగడం మాత్రం హైదరాబాద్‌లోనే జరిగింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టడం కోసం కొన్ని జాతకాలు, ఇతర విషయాలను పరిగణలోకి తీసుకుని తన పేరుకు ముందు హయతిని జత చేసుకుంది. టాలీవుడ్‌లో ఈమెకు చాలా ప్రయత్నాల తర్వాత అవకాశం దక్కింది. మొదటి సినిమా విజయం దక్కించుకోక పోవడంతో ఆఫర్ల కోసం ఎక్కువ రోజులు వెయిట్ చేయాల్సి వచ్చింది. ఐటెం సాంగ్స్‌కి, వెబ్ సిరీస్‌లకు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాస్త సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తే తమిళనాట ఈ అమ్మడికి వరుస ఆఫర్లు దక్కవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## అఖండ 3: సర్ ప్రైజ్ ఇవ్వబోతున్న బిగ్ స్టార్



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ 2 - తాండవం' షూటింగ్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అఖండ సృష్టించిన ప్రభంజనం తర్వాత ఈ కాంబో నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. టైటిల్ వీడియో విడుదలైనప్పటి నుంచే మూవీపై క్రేజ్ మామూలుగా లేదు. బాలయ్య మాస్ యాటిట్యూడ్, బోయపాటి మాస్ ట్రీట్‌మెంట్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లవైపు రప్పించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇంతలోనే అఖండ 3కి సంబంధించిన ఆసక్తికర రూమర్స్ తెగ వైరల్ అవుతున్నాయి. అఖండ 2 పూర్తి కాగానే అఖండ 3 ప్రీ-ప్లానింగ్ మొదలైనట్టు టాక్. ఇప్పటికే బాలీవుడ్ స్టార్స్‌తో కూడిన విలన్ క్యారెక్టర్‌లను ఫిక్స్ చేయాలనే ఆలోచన బోయపాటి టీం చేస్తున్నట్టు సమాచారం. అఖండ 2లో సంజయ్ దత్ పాత్ర మేజర్ అట్రాక్షన్ కానుందనే టాక్ వినిపిస్తోంది.

ఇప్పుడు అఖండ 3 కోసం సన్నీ డియోల్ పేరూ గట్టిగా వినిపిస్తోంది. లేటెస్ట్ గా అఖండ 2 సినిమా జార్జియాలో కొత్త షెడ్యూల్‌ను ప్రారం భించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్‌కు స్పెషల్ ఆకర్షణగా బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ జాయిన్ అవు తున్నారట. అయితే అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, సన్నీ డియోల్ ఈ సినిమాలో కేవలం గెస్ట్ రోల్‌లో మాత్రమే కనిపించబోతున్నారని తెలుస్తోంది. పూర్తి లెంగ్త్ విలన్ రోల్ అనుకోకుండా, ఒక కీలకమైన చిన్న పాత్రలో ఫుల్ పవర్ ప్యాక్ గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వనున్నారని సమాచారం. సన్నీ డియోల్ పాత్ర గురించి కొన్ని రిపోర్ట్స్ ప్రకారం, ఆయన గెస్ట్ రోల్ అఖండ ఫ్రాంచైజీలో మూడో భాగానికివేదిగా మారే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ, సన్నీ డియోల్ అఖండ యూనివర్స్‌లో ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకుల్లో మంచి ఉత్సాహాన్ని రేపుతోంది. సన్నీ డియోల్ తన లేటెస్ట్ చిత్రం 'జాట్'తో బా క్సాఫీస్ వద్ద దుమ్మురేపుతున్నారు. 100 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా విజయంతో సన్నీ డియోల్ మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ఈ హవాలో అఖండ 2లో గెస్ట్ రోల్ చేయడం ఆయన కెరీర్‌కు మరింత బూస్ట్ ఇచ్చేలా చేస్తుందా అనే ఆసక్తి అందరిలో ఉంది. మొత్తం మీద అఖండ 2లో సన్నీ డియోల్ గెస్ట్ రోల్ సినిమాకు అదనపు మసాలా జోడించనుంది. బాల య్య పవర్, బోయపాటి మాస్ ట్రీట్‌మెంట్‌తో కలిసి సన్నీ సర్ప్రైజ్ అప్పియరెన్స్ ప్రేక్షకులకు ఫుల్ కిక్ ఇచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మరి అధికారిక వివరాలు ఎప్పుడు బయటకు వస్తాయో చూడాలి

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499